ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మెదక్
20
శుక్రవారం 4 ఆగస్టు 2017



నీటి సంరక్షణకు

తోడ్పడాలి

- 'భూగర్భజల సమస్యలు-నిర్వహణ' అవగాహన సదస్సులో కలెక్టర్ భారతిహోళికేరి

4 లో

సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ భారతిహోళికేరి





మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో వాహనాల రద్దీ

యమపురి దారులు!

5

జిల్లా కేంద్రంలో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రోడ్డుపై నడిచివెళ్తుంటే ఏవైపు నుంచి వాహనం వచ్చి గుద్ది పోతుందోననే భయం పట్టణ ప్రజలను వెంటాడుతోంది. అవసరానికి తగ్గ రహదారులు లేకపోవడం, ఉన్నవాటి విస్తరణలో జాప్యం, బైపాస్ లేకపోవడం వంటి కారణాలతో పట్టణ రోడ్లు రక్తమోడుతున్నాయి. రెండురోజుల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మరణించడంతో పరిస్థితేంటో తెలుస్తోంది.



లారీ ఢీకొని మృతిచెందిన మహిళ (ఫైల్)

బై'పాస్' లేక బలవుతున్న నిండు ప్రాణాలు

- జిల్లా కేంద్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు
- ప్రతిపాదనల దశలోనే మగ్గుతున్న రింగురోడ్డు
- పనిచేయని సిగ్నల్ వ్యవస్థ..తప్పని అవస్థ
- పట్టణంలోని కానరాని ఫుట్‌పాత్‌లు: యథేచ్ఛగా ఆక్రమణలు

గిరిజన యువకుడి

దారుణ హత్య



పోచయ్య ఇంటి ఎదుట మృతదేహంతో ఆందోళన చేస్తున్న కుటుంబీకులు

- మృతదేహాన్ని ఎక్కల పోచయ్య ఇంటి ఎదుట ఉంచి ఆందోళన
- ఉద్రిక్తంగా మారిన ఆశిన్‌పల్లి గ్రామం

3

ఆగని కార్మికుల ఆందోళన

తప్పని రైతుల అవస్థలు

- నిరసన వీడని విద్యుత్ కార్మికులు
- నిలిచిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు
- వానల్లేక.. పంటలెండిపోయి ఆవేదన చెందుతున్న రైతులు

5



తూప్రాన్‌లో రైతులే ట్రాన్స్‌ఫార్మర్‌ను దించుకుంటున్న దృశ్యం

'ఎత్తిపోతల'

ఉత్తదేనా!

- పుష్కలంగా నీరున్నా మరమ్మతుకు నోచుకోని పైప్‌లైన్, మోటార్లు
- అధికారులకు విన్నవించినా పట్టించుకోని వైనం
- చెరువులోకి నీరు రాక బీడుభూములుగా మారిన పొలాలు
- పంటల్లేక విలవిల్లాడుతున్న రైతన్నలు

5



సంగాయిపేటలో వృథాగా ఉన్న ఎత్తిపోతల ట్యాంకు

ఇంటర్వ్యూ



ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా

ఆర్టీసీ బస్సులు

● నారాయణఖేడ్ ఆర్టీసీ డీఎం విజయ్‌కుమార్

నారాయణఖేడ్ : ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సులు నడుపుతున్నామని స్థానిక ఆర్టీసీ డీఎం విజయ్‌కుమార్ తెలిపారు. మెరుగైన సేవలు అందిస్తూనే నష్టాలను తగ్గించడానికి కృషి చేస్తున్నామన్నారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

నారాయణఖేడ్ డిపోకు ఏ మేరకు నష్టాలు ఉన్నాయి ?

నారాయణఖేడ్ డిపో పరిధిలో గతంలో నష్టాలు అధికంగా ఉండేవి. ప్రస్తుతం వాటిని తగ్గించడానికి అవసరమైన చర్యలు చేపడుతుండడంతో నష్టం రూ. 55 లక్షల వరకు తగ్గింది. నష్టాలను అధిగమించడానికి ఎప్పటికప్పుడు షెడ్యూల్స్‌లో మార్పులను తీసుకొస్తున్నాం.

డిపో పరిధిలో ఎన్ని బస్సులు ఉన్నాయి ?

నారాయణఖేడ్ డిపో పరిధిలో 66 బస్సులు ఉన్నాయి. వీటి ద్వారా 65 షెడ్యూళ్లు నడుపుతున్నాం. ఇందులో 19 అద్దె బస్సులు ఉండగా, 6 సూపర్ లగ్జరీ, 2 డీలక్స్ బస్సులు, మిగతావి ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సులుగా ఉన్నాయి.

రోజూ ఎన్ని కిలో మీటర్లు బస్సులు నడుస్తున్నాయి ?

డిపో పరిధిలోని ప్రతి రోజు దాదాపు 28 వేలకు పైగా కిలో మీటర్లు పైగా బస్సులు నడుస్తున్నాయి. వీటి ద్వారా ప్రతి రోజు రూ.6.50 లక్షల వరకు ఆదాయం వస్తుంది.

కొత్త రూట్లలో బస్సులు నడుపుతున్నారా ?

కొత్తగా తిరుపతి, నాందేడ్‌లకు బస్సులు నడపడానికి ప్రతిపాదనలు తయారు చేశాం. ఇటీవల కాలం చెల్లిన బస్సుల స్థానంలో ఆరు కొత్త బస్సులు కూడా వచ్చాయి.

విద్యార్థులకు బస్సు పాసులు ఏ విధంగా ఇస్తున్నారు?

ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల వారికే ఆన్‌లైన్ విధానంతో బస్సు పాసులు ఇస్తున్నాం.

బస్సులను అద్దెకు ఏ విధంగా ఇస్తున్నారు ?

బస్సులను ప్రజల అవసరాలకు అనుగుణంగా అద్దెకు ఇస్తున్నాం. గతంలో కచ్చితంగా 330 కిలో మీటర్లు తిప్పాల్సి ఉండేది. ప్రస్తుతం ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఆరు గంటలు, ఎనిమిది గంటలు, పది గంటలు, ఇరవై నాలుగు గంటలు లేదంటే తక్కువలో తక్కువగా 200 కిలో మీటర్లకు కూడా బస్సులను అద్దెకు ఇస్తున్నాం.

సామాజిక సేవలో యువత

- విద్య, వైద్యం, ఆరోగ్య రంగాల్లో యువత స్వచ్ఛంద కార్యక్రమాలు
- ఐదు గ్రామాల్లో విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్లు
- బ్యాగులు, స్టేషనరీ అందజేత. ప్రతి ఏటా పోటీ పరీక్షల నిర్వహణ
- ప్రతిభను వెలికితీసేలా చిగురు కార్యక్రమం నిర్వహణ
- ఆదర్శంగా యూత్ ఫర్ సేవా సంస్థ
- అభివృద్ధే ధర్మసేనా యూత్ లక్ష్యం

బ్యాగులు పంపిణీ చేస్తున్న యూత్ ఫర్ సేవా సభ్యులు



జిన్నారం: సామాజికసేవ కోసం యువకులు ఎంతో కృషి చేస్తూ, గ్రామాల్లో చైతన్యం అవగాహన కల్పిస్తూ ఔరా అనిపిస్తున్నారు. కొందరు యూత్ ఫర్ సేవా సంస్థ పేరిట మూడేళ్లుగా మండలంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టగా.. ధర్మసేనా యూత్ సభ్యులు గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

సామాజిక సేవలో యూత్ ఫర్ సేవా

హైదరాబాద్ కేంద్రంగా విద్యార్థులు, ఉద్యోగస్థులు, యువత కలిసి ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థ యూత్ ఫర్ సేవా. సంస్థ పేరులో ఉన్నట్లే సేవల కోసమే ఇందులోని యువజనులు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టారు. సోలక్‌పల్లికి చెందిన శ్రీశైలంయాదవ్ 2014 సంవత్సరం నుంచి 15 మంది వలంటరీలతో తమ కార్యకలాపాలు ప్రారంభించారు. ఈ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్‌గా ఉన్న శ్రీశైలంయాదవ్ ఆధ్వర్యంలో యూత్ ఫర్ సేవా తరఫున విద్యా, వైద్యం, పర్యావరణ రక్షణ అంశాలపై వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ఇందుకు పలు పాఠశాలలను వేదికలుగా చేసుకుని విద్యార్థులను చైతన్యవంతం చేస్తున్నారు. విద్యార్థులకు ఆరోగ్య రక్షణ, పర్యావరణ ఆవశ్యకత, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగం ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా మూడేళ్లుగా పలు పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, ఇతర విద్యా పరికరాల పంపిణీ, క్రీడా, వ్యాసరచన, వకృత్య పోటీల నిర్వాహణ, బహుమతులు అందజేత చేపట్టారు. ఇక ఉచితంగా రాళ్లకత్వ, ఊట్ల, దాదిగూడెం, శివానగర్ గ్రామాల పాఠశాల విద్యార్థులకు సంస్థ సభ్యులు ట్యూషన్లు నిర్వహిస్తున్నారు. కాగా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ షేక్‌పేటలోని ఇంజనీరింగ్ కళాశాలలో 'చిగురు' పేరిట ప్రతి ఏటా పోటీ పరీక్షలను నిర్వహిస్తామని యూత్ ఫర్ సేవా జిల్లా కో ఆర్డినేటర్ శ్రీశైలంయాదవ్ తెలిపారు. పాఠశాలలో గురువులు, తల్లిదండ్రుల విషిష్టతను తెలిపేలా గతేడాది దాదిగూడెం పాఠశాలలో పాదపూజ పేరిట కార్యక్రమం నిర్వహించామన్నారు. తమ సంస్థ తరఫున మండలంతో పాటు జిల్లాలోనూ సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరిస్తామని వారు తెలిపారు.

గ్రామానికి అండ

మండలంలోని రాళ్లకత్వ గ్రామానికి చెందిన ధర్మసేనా యూత్ స్థానిక సమస్యల పరిష్కారం, సామాజిక, విద్య రంగాల్లో అందిస్తున్న సేవలు ప్రశంసనీయం. మండల యువజన సంఘాల అధ్యక్షుడిగా పనిచేస్తున్న రామకృష్ణ ఆధ్వర్యంలో రాళ్లకత్వలోని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. ఇక్కడ ధర్మసేన యూత్ పేరిట ఏర్పాటు చేసిన యువజన సంఘం ఆధ్వర్యంలో గతేడాది స్థానిక చెరువుకు గండిపడగా స్వచ్ఛందంగా యువకులు పూడ్చేశారు. ప్రతి ఏటా పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీల నిర్వాహణ, స్వచ్ఛభారత్, హరితహారం కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సంఘం ఆధ్వర్యంలోనే ప్రజల కోసం ఒక బస్టాండ్ నిర్మించడం విశేషం. గ్రామానికి ఏ సమస్య వచ్చినా.. ప్రజా ప్రతినిధులకు సహకరిస్తూ పరిష్కరించడంలో యూత్ సభ్యులు పాల్గొంటున్నారు. ఇలా యువకులు స్వచ్ఛందంగా సేవ చేయడాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు.

సేవే లక్ష్యం



గ్రామాల అభివృద్ధిలో సహకారం, సమాజ సేవే లక్ష్యంగా యూత్ ఫర్ సేవా సంస్థ పని చేస్తున్నది. మా సంస్థ ఉమ్మడి జిల్లా పరిధిలో కార్యకలాపాలు చేపడుతుంది. జిన్నారం మండలంలోని ఐదు గ్రామాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

\- శ్రీశైలంయాదవ్, జిల్లా కో ఆర్డినేటర్

సామాజిక సేవే లక్ష్యం



మండలంలోని యువజన సంఘాల ఆధ్వర్యంలో సామాజిక సేవ చేయడమే మా లక్ష్యం. ముందుగా సొంత గ్రామంలో సేవా కార్యక్రమాలు చేపట్టాం. మండల సంఘాల ఆధ్వర్యంలోను పలు కార్యక్రమాలు చేపడతాం.

\- రామకృష్ణ, మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు







పోటీ పరీక్షల విజేతలకు సరిఫికేట్స్ అందజేత...., పాఠశాలలో ఆరోగ్యంపై అవగాహన...., చెరువు గండిని పూడ్చేస్తున్న యువకులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ఉద్యోగపర్వం

● టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముత్యాలు



నర్సాపూర్‌రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి. సర్వీస్ రూల్స్, జోనల్ వ్యవస్థను కొనసాగిస్తూ మూడంచెల విధానంతో ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలి. పండిట్, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సెమీరెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలి. స్పెషల్ టీచర్స్‌గా పనిచేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలి. జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టులు, డీఈవో కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఎంఆర్సీ కార్యాలయంలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలి. అన్ని పాఠశాలలకు స్థల విస్తీర్ణ పరిధిని నిర్ణయిస్తూ రెవెన్యూ అధికారులు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి. సీపీఎస్ విధానం రద్దు కోసమే పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టాం. నిరసనలు, వినతిపత్రాలతో అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం. జిల్లాలో ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా టీపీటీఎఫ్ ముందుండి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నది.

శ్రావణ మాసం... ప్రతి రోజూ ప్రత్యేకమే



కోహెడ: పవిత్ర మాసాల్లో శ్రావణం ఒకటి. శ్రావణ మాసంలో సోమ, మంగళ, శుక్రవారాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. మొదటి సోమవారం పౌఢ్యమితో ప్రారంభమవుతుంది. సోమవారం ఆది దేవత జౌడేశ్వరికి పూజలు చేస్తే సత్ఫలితాలు లభిస్తాయి. ఈ మాసంలో ఒక్కో రోజు ఒక్కో దేవుడిని పూజిస్తారు. సోమవారం శివునికి అభిషేకం, మంగళవారం మంగళగౌరి వ్రతం, బుధవారం అయ్యప్పస్వామి, విఠలుడికి పూజలు, గురువారం సాయిబాబా, గురుదేవుడికి ఆరాధన పూజలు, శుక్రవారం లక్ష్మీదేవి, తులసీకి, శనివారం ఆంజనేయుడు, వెంకటేశ్వరుడు, శనేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శ్రావణ మాసంలో రెండో సోమవారం శుక్లాష్టమి ఆదిదేవత, అష్టమాతృలకు ఫలము, దుర్గతి నాశనం, మూడో సోమవారం పౌర్ణమి, ఆదిదేవుడు చంద్రుడు ఈ రోజు పూజలు చేయడం ద్వారా ధన, ధాన్య ఆయురారోగ్యాలు భోగ భాగ్యాలు కలుగుతాయి ఆ రోజు అన్నా చెల్లెల్ల అనుభందానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి నిర్వహిస్తారు. నాల్గో సోమవారం బహుళసప్తమి సూర్యభగవానుడికి పూజలు చేయడం ద్వారా ఆయురారోగ్య ప్రాప్తి కలుగుతుంది. ఈ మాసం శభముహుర్తాలకు అనుకూలం. నెల రోజుల పాటు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తే మంచి జరుగుతుంది. ప్రతి ఒక్కరూ శ్రావణ మాసంలో శివుడికి అభిషేకం చేయడం ఎంతో శ్రేష్టం.

లారీ ఢీ కొని యువతి మృతి



మృతి చెందిన ధనలక్ష్మి

మెదక్ క్రైం: లారీ ఢీ కొని ఓ యువతి మృతి చెందిన సంఘటన మెదక్‌లో గురువారం చోటు చేసుకుంది. పట్టణ పోలీసుల కథనం ప్రకారం.. మెదక్‌లోని ఫతేనగర్‌కు చెందిన ధనలక్ష్మి స్థానిక ఓ ప్రైవేటు పిల్లల ఆస్పత్రిలో ఆయాగా పని చేస్తోంది. గురువారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళుతుండగా రాందాస్ చౌరస్తా సమీపంలో రోడ్డు దాటుతున్న క్రమంలో అతివేగంగా వచ్చి లారీ ఢీ కొట్టింది. దీంతో ధనలక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



మృతి చెందిన బాలమల్లు

నిజాంపేట: ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండలం తిప్పన్నగుల్ల గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దొమ్మ బాలమల్లు(45) కూతురు వివాహానికి, పంట పాగుకు అప్పులు చేశాడు. అప్పుల బాధతో మనోవేదనకు గురై తన పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య శ్యామల, నలుగురు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిజాంపేట ఎస్ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గిరిజన యువకుడి దారుణహత్య





హత్యకు గురైన రవి, రోదిస్తున్న కుటుంబ సభ్యులు

- **శవాన్ని పోచయ్య ఇంటి వద్ద ఉంచి ఆందోళన**
- **ఆశిన్‌పల్లిలో టెన్షన్ టెన్షన్**

టేక్మాల్: నేర చరిత్ర కలిగిన యువకుడిని అతి దారుణంగా హత్యచేసిన ఘటన టేక్మాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆశింపల్లి శివారులో గురువారం వెలుగుచూసింది. మండలంలోని హసన్‌మహ్మద్‌పల్లి తండాకు చెందిన కూల్‌సూత్ రవి(32)ని గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి గొడ్డళ్లతో నరికి చంపినట్లు మెదక్ డీఎస్పీ తెలిపారు. హత్యకు గురైన రవిపై ఇదివరకు 29చోరీ, ఇతర కేసులు ఉన్నట్లు తెలిపారు. ఇతనిపై టేక్మాల్, పాపన్నపేట, కామారెడ్డి, నాగిరెడ్డిపేట, దేవునిపల్లి, దీదీపేట్, సదాశివనగర్, పెద్ద శంకరంపేట తోపాటు పలు పోలీస్‌స్టేషన్లలో కేసులు ఉన్నాయన్నారు. రవి హత్య విషయం ఉదయం మండలంలో దావానంలా వ్యాపించడంతో టేక్మాల్, పాపన్నపేట తదితర గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా వచ్చి మృతదేహాన్ని చూశారు. సంగారెడ్డి నుంచి డాగ్‌స్క్వాడ్‌ను రప్పించారు. జాగిలం ఘటనా స్థలం నుంచి ఆశిన్‌పల్లి గ్రామానికి చెందిన ఎక్కల పోచయ్య ఇంటి ముందు ఆగడంతో రవి బంధువులు, ప్రజలు పోచయ్య ఇంటిముందు శవాన్ని ఉంచి ఆందోళన చేశారు. పోచయ్య ఇంటికి తాళం ఉండడంతో అక్కడే ఉన్న ట్రాక్టర్‌ను దహనం చేసేందుకు యత్నించారు. ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. తమకు న్యాయం జరిగే వరకు మృతదేహాన్ని తరలించేది లేదని మృతుడి భార్య ఛాంగ్ని, కుటుంబ సభ్యులు, బంధువులు స్పష్టం చేశారు. శవాన్ని ఆశింపల్లి శివారు నుంచి గ్రామానికి తీసుకువచ్చే ప్రయత్నంలో పోలీసులకు, ఆందోళన కారులకు ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఒకదశలో పోలీసులపై రాళ్లురువ్వే ప్రయత్నం చేశారు.

పోలీసు శాఖ ఎన్ని చర్యలు తీసుకున్నా మృతదేహాన్ని ఎక్కల పోచయ్య ఇంటి ముందు పెట్టి అక్కడే దహనం చేస్తామని పేర్కొన్నారు. రవి తప్పు చేస్తే జరిమానా విధించాలే గానీ హత్యచేస్తే ఎలా అని బాధితులు ప్రశ్నించారు. మెదక్ సీఐ రామకృష్ణ, టేక్మాల్ ఏఎస్ఐలు సత్యనారాయణ, సర్దార్, రేగోడ్ ఎస్ఐ జానయ్య, మెదక్ రూరల్ ఎస్ఐ లింబాద్రి, పాపన్నపేట ఎస్ఐ మల్లేశం, కొల్చారం ఎస్ఐ విద్యాసాగర్‌రావు, హవేళీఘణపూర్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. మెదక్ డీఎస్పీ నాగరాజు సంఘనా స్థలికి చేరుకొని కుటుంబసభ్యులతో చర్చించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. డాగ్‌స్క్వాడ్ సిబ్బంది బస్వరాజ్, క్లూస్ టీం ఇన్‌స్పెక్టర్ రాజేందర్ ఆధారాలు సేకరించారు.

నిందితులను వదిలే ప్రసక్తే లేదు

రవి హత్య కేసులో నిందితులు ఎంతటివారైనా వదిలే ప్రసక్తే లేదు. ఈ కేసును అన్ని కోణాల్లో విచారణ జరిపి నిందితులను పట్టుకుంటాం. ఆశింపల్లి, హసన్‌మహ్మద్‌పల్లి తండాల్లో పోలీస్ ప్రికటింగ్ కొనసాగుతుంది. ఈ కేసును అల్లాదుర్గం సీఐ రవీందర్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను పట్టుకుంటాం.

- నాగరాజు, డీఎస్పీ, మెదక్

విద్యుదాఘాతంతో యువ రైతు మృతి

- **పోతంశెట్టిపల్లిలో ఘటన**
- **విషాదంలో కుటుంబం**

కొల్చారం: విద్యుదాఘాతంతో యువ రైతు మృతి చెందిన సంఘటన కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి శివారులో గురువారం చోటు చేసుకుంది. కుటుంబీకులు, గ్రామస్థుల కథనం ప్రకారం... పోతం శెట్టిపల్లికి చెందిన నాగరాజు (24) పొలం వద్ద మోటారును బాగు చేస్తున్న క్రమంలో కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. మృతుడికి భార్య సౌజన్య ఉంది. ఎస్ఐ విద్యాసాగర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన యువ రైతు నాగరాజు

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

విద్యుదాఘాతంతో మృతిచెందిన నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని సర్పంచ్ యాదాగౌడ్ తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

చిలప్‌చెడ్: మండలంలోని గౌతాపూర్ పానాది తండాలో గురువారం విద్యుదాఘతంతో ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన రవి ఆవునుగడ్డి మేపేందుకు పొలానికి తోలుకెళ్లాడు. అక్కడ బోరుబావికి ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలను తాకడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది.

భూ వివాదంలో మొక్కజొన్న పంట ధ్వంసం

మెదక్ రూరల్: భూ వివాదంలో మొక్క జొన్న పంటను ప్రత్యర్థులు ధ్వంసం చేశారు. ఈ ఘటన మెదక్ మండలం అవుసులపల్లి లో గురువారం చోటు చేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మైసమ్మకు కొంత భూమి ఉంది. అందులో మొక్కజొన్న పంట వేశాడు. అయితే ఆ భూమి తనదని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గొడవ పడుతున్నాడు. ఈ క్రమంలో అర్ధరాత్రి పంటను పూర్తిగా ధ్వంసం చేశాడు.

‘నీలగిరి’తో రూ.160 కోట్ల ఆదాయం

- కొండాపూర్ బొటానికల్ గార్డెన్ అభివృద్ధి
- మారుమూల ప్రాంతాల అభివృద్ధికి, ఉపాధికి కార్పొరేషన్ కృషి
- ఈ ఏడాది మలబారు వేప పెంపకం
- రాష్ట్ర ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి




మనోహరాబాద్ నర్సరీలో నీలగిరి క్రోన్స్ పెంపకాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ నరేందర్‌రెడ్డి
ఇసుకలో మలబారు వేప మొక్కల పెంపకాన్ని పరిశీలిస్తున్న నరేందర్‌రెడ్డి

తూప్రాన్: నీలగిరి చెట్ల టెండర్‌తో రాష్ట్ర ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఈ ఏడాది రూ.160 కోట్ల ఆదాయం సమకూరిందని ఆ సంస్థ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎకో టూరిజంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గురువారం మెదక్ జిల్లా మనోహరాబాద్‌లోని సంస్థ నర్సరీని ఆయన సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది కొత్తగా మంచిర్యాల, నల్గొండలో కార్పొరేషన్ ప్రాజెక్టులు చేపట్టిందన్నారు. కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్‌ను రూ.4కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు. సోషల్ రెస్పాన్స్ కింద హరితహారంలో భాగంగా జూన్ 12న తమ కార్పొరేషన్ తరఫున 7వేల మొక్కలు నాటినట్లు చెప్పారు. నల్గొండలోని మహాత్మగాంధీ యూనివర్సిటీలో మామిడి మొక్కల ప్లాంటేషన్ ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. మారుమూల ప్రాంతాల అభివృద్ధి, ఉపాధి కల్పించడానికే ఈ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు నరేందర్‌రెడ్డి తెలిపారు. కార్పొరేషన్ ద్వారా చేపట్టిన నర్సరీలోని మొక్కలనే రైతులు ఎక్కువగా ఇష్టపడుతున్నట్లు చెప్పారు. ఇప్పటికీ నీలగిరి, జీడిమామిడి, వెదురు మొక్కల నర్సరీలు ఉండగా, ఈ ఏడాది కొత్తగా మలబారువేప పరిచయం చేస్తున్నామన్నారు. మలబారువేప 4వేల కిలోల విత్తనంతో 3లక్షల మొక్కలను నర్సరీలో పెంచబోతున్నట్లు నరేందర్‌రెడ్డి తెలిపారు. వాటి జర్మినేషన్ 20శాతమే ఉంటుందని, రైతులకు సైతం సరఫరా చేస్తామన్నారు. 33,743 హెక్టార్లలో ప్లాంటేషన్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో మెదక్ జిల్లా మనోహరాబాద్, ఆదిలాబాద్ జిల్లా కాగజ్‌నగర్ (కొమురం భీమ్), ఖమ్మం జిల్లా సత్తుపల్లి, మాదారం, ఆశ్వారావుపేటలో కార్పొరేషన్‌కు నర్సరీలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డీఎం శిరీష, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్లు జమీలా, గణేష్, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ నీలకంఠం, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

మొట్టమొదటి సారిగా మనోహరాబాద్ రిజర్వు ఫారెస్టు నర్సరీకి విచ్చేసిన ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి నర్సరీలోని నీలగిరి క్రోన్స్ మొక్కల పెంపకం, ఇసుకతో చేపట్టిన మలబారువేప మొక్కలను క్షుణ్ణంగా పరిశీలించారు.

నీటి దుర్వినియోగాన్ని తగ్గించాలి

- జల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత
- జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి
- ‘భూగర్భజల సమస్యలు-నిర్వహణ’పై అవగాహన సదస్సు

మెదక్ రూరల్: ప్రాణికోటికి జలమే జీవాధారమని... నీటి సంరక్షణకు ప్రతిఒక్కరూ తోడ్పడాలని జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి అన్నారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో గురువారం కేంద్రీయ భూగర్భజల బోర్డు రీజనల్ డైరెక్టర్ సుబ్బారావు అధ్యక్షతన ‘జిల్లాలో భూగర్భజల సమస్యలు, నిర్వాహణ’ అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో నీటికి అధిక ప్రాధాన్యం ఉందన్నారు. ప్రజలందరూ నీటి వాడకంలో పొదుపును పాటించాలని ఆమె సూచించారు. జిల్లా పూర్తిగా వ్యవసాయాధారితమైందని, ఇక్కడ 70శాతానికి పైగా రైతులు భూగర్భజలాలపైనే ఆధారపడి పంటలు సాగు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. భూగర్భజలాలు వినియోగించడం ఎంత ముఖ్యమో, వాటిని పెంపొందించుకోవడం కూడా అంతే ముఖ్యమని భావించాలన్నారు. రైతులు బోరుబావుల ద్వారా వ్యవసాయం చేస్తున్నారని, నీటిని కాపాడేందుకు బోరుమోటర్ల వద్ద ఆటోమెటిక్ పరికరాలను తొలగించాలని సూచించారు. ప్రకృతిని కలుషితం చేయడం మానవ మనుగడకు ప్రమాదమన్నారు. దీనివల్ల ప్రకృతి కలుషితమై వర్షాలు లేక కరువు కాటకాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం హరితహారం మొక్కలు నాటుతూ మిషన్ కాకతీయ ద్వారా నీటిని కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో సీతారామారావు, ఆర్డీవో నగేష్,జిల్లా వ్యవసాయాధికారి పరశురాం, ఇరిగేషన్ అధికారి ఏసయ్య, ప్రాజెక్టు కోఆర్డినేటర్ సిద్దార్థ్ కుమార్, డాక్టర్ బివి రావు, ఎంఆర్‌కె రెడ్డి, మారుతిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ భారతిహోళికేరి, హాజరైన అధికారులు, రైతులు

జిల్లాలో కొత్తగా 15 సహకార బ్యాంకుల ఏర్పాటు

- ‘ఏ’ క్లాస్ బ్యాంకుగా డీసీసీబీ
- గత ఏడాది రూ.323 కోట్ల పంట రుణాలు
- గ్రామాల్లో గృహ రుణాలు
- స్వయం సహాయక సంఘాలకు, చిరు వ్యాపారులకు రుణాలు
- ఉమ్మడి మెదక్ డీసీసీబీ సీఈవో మంచె శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న సీఈవో శ్రీనివాస్

జగదేవ్‌పూర్: ఉమ్మడి మెదక్ జిల్లాలో నూతనంగా 15 సహకార బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రం సహకార బ్యాంకు సీఈవో మంచె శ్రీనివాస్ తెలిపారు. జగదేవ్‌పూర్‌లో కొత్తగా ప్రారంభించిన సహకార బ్యాంకును గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ఎనిమిది బ్యాంకు శాఖలు ప్రారంభం కాగా, మరో 7 శాఖలను ఈ నెలాఖరు వరకు ప్రారంభిస్తామన్నారు. గత ఏడాది రూ.323కోట్ల పంట రుణాలివ్వగా, కొత్తగా రూ.42కోట్ల రుణాలు అందించామన్నారు. మొత్తం రూ.480కోట్లను రుణాల కింద ఇవ్వగా, రూ.750కోట్ల టర్నోవర్ కావడంతో డీసీసీబీని ‘ఏ’ క్లాస్ బ్యాంక్‌గా గుర్తించామని ఆయన పేర్కొన్నారు. కాగా భూమిలేని సన్నకారు రైతులను ప్రోత్సహించడానికి పాడి పరిశ్రమకు రుణాలిస్తున్నామని చెప్పారు. నాబార్డు సహకారంతో విజయ డెయిరీతో టైఅప్ చేసుకొని గ్రూపులుగా ఏర్పాటుచేసి రుణాలివ్వడం జరుగుతుందని, సిద్దిపేట జిల్లాలో 3500 గ్రూపులకు రూ.30కోట్ల రుణాలిచ్చామని సీఈవో శ్రీనివాస్ వివరించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు కూడా రుణాలిస్తున్నామన్నారు. చిరువ్యాపారస్తుల కోసం ‘స్వయంకృషి’ పథకాన్ని ప్రవేశపెట్టామని, ఈ పథకం ద్వారా చిన్న వ్యాపారులకు రూ.50వేల నుంచి రూ.2లక్షల వరకు రుణాలిస్తామని పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో గృహ రుణాలు, విదేశాలలో ఉన్నత చదువుల కోసం రుణాలిస్తామన్నారు. సహకార బ్యాంకులలో డిజిటల్ లాకర్లు ఏర్పాటు చేశామన్నారు.

ఈ సమావేశంలో డీసీసీబీ జనరల్ మేనేజర్లు వెంకటేశం సంపత్‌కుమార్, డీజీఎం శ్రీనివాస్, బ్రాంచి మేనేజర్ నాగభూషణం తదితరులున్నారు.

రహదారుల నిర్వహణపై శ్రద్ధచూపాలి

- కేజ్‌వీల్‌లు నడవకుండా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి

హవేళీఘణపూర్/మెదక్ రూరల్: రహదారుల నిర్మాణంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి సూచించారు. హవేళీఘణపూర్‌లోని డైట్ శిక్షణా కేంద్రంలో జరిగిన పంచాయతీ రాజ్ రీజియన్ ఇంజనీర్లు, కాంట్రాక్టర్ల శిక్షణ తరగతులకు ఆమె హాజరై మాట్లాడారు. జిల్లాలో అత్యధికంగా గ్రామీణ ప్రాంతాలే ఉన్నందున ఆ ప్రాంతాలకు రోడ్లు వేసిన కొద్దికాలానికే అధ్వాన్నంగా మారుతున్నాయన్నారు. రోడ్ల పరిరక్షణ కోసం అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో రోడ్ల నిర్మాణం కోసం గ్యాంగ్‌మెన్ వ్యవస్థ ఉండేదని, రోడ్లపై గుంతలు ఏర్పడితే వారు మరమ్మతులు చేసేవారన్నారు. ప్రస్తుతం ఆ వ్యవస్థ లేనందున రోడ్లు మరమ్మతులకు నోచుకోవడం లేదన్నారు. ప్రధానంగా ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి రోడ్లు నిర్మిస్తే ఆర్నెళ్లలోనే గుంతలుగా మారుతున్నాయన్నారు. కేజ్‌వీల్ ట్రాక్టర్ల రాకపోకలతో గ్రామాల్లోని రోడ్లు పాడవుతున్నాయని ఆమె అన్నారు. ఇందుకోసం పీఆర్ శాఖనే కాకుండా ఇతర శాఖల సమన్వయంతో రోడ్ల పరిరక్షణ కోసం చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పీఆర్‌ఎస్సీ సంజీవరావు, ఈఈ వెంకటేశ్వర్లు, సిద్దిపేట ఈఈ రాజ్‌శేఖర్‌రెడ్డి, సంగారెడ్డి ఈఈ దామోదర్, వేణుమాదవ్‌రావు, జగదీశ్వర్ హాజరయ్యారు.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి

‘విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలి’

మెదక్ అర్బన్: లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నతులుగా ఎదిగేలా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక వైటీసీ భవనంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ‘లిటిల్ టీచర్-లిటిల్ లీడర్’ అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పునాది నిర్మాణం గట్టిగా ఉండాలని లక్ష్యం ఉన్నంతంగా ఎంచుకొని దానికి అనుగుణంగా విద్యార్థులు విద్యాభ్యాసం చేయాలన్నారు. తరగతి గదిలో ఉన్న విద్యార్థులందరూ ఒకేలా ఉండరని, వివిధ స్థాయిలో తమ ఐక్యూలెవల్స్ ఉంటాయని ఆమె పేర్కొన్నారు. అందుకే లిటిల్ టీచర్-లిటిల్ లీడర్ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి మధుమోహన్, ప్రిన్సిపాల్ సుదర్శన్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నిజాంపేట: మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం జాయింట్ కలెక్టర్ సురేశ్‌బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరు వేళలు పాటించాలన్నారు. రెవెన్యూ ప్రక్షాళనలో భాగంగా వీఆర్వోలు గ్రామ పహాణీలో తప్పులు లేకుండా, రైతులకు ఇబ్బందులు లేకుండా ఇంటింటికీ సర్వే నిర్వహించి రికార్డులను సరిచేయాలని, పట్టేదార్ సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. జేసీ వెంట తహసీల్దార్ ఆనంద్‌రావు, వీఆర్వో స్వామి రాందాస్ ఉన్నారు.

‘కేసీఆర్ చౌకబారు మాటలు మానుకో’

మెదక్ రూరల్: ముఖ్యమంత్రి కేసీఆర్ చౌకబారు మాటలు మానుకోవాలని సీపీఎం మెదక్ జిల్లా కమిటీ సూచించింది. వామపక్షాలపై ఆయన చేసిన వ్యాఖ్యలపై సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి స్థాయికి దిగజారి వ్యాఖ్యాలు చేశారన్నారు. ఆ వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారని, హామీల మేనిఫెస్టోను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మూడేళ్ల కాలంలో సీఎం చేసిన ప్రగతి ఏమిటో చెప్పకుండా విమర్శలే ప్రధానంగా చేశారన్నారు. ప్రజలు సీఎం మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. సీపీఎంపై వ్యాఖ్యాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విధుల నిర్వహణలో అలసత్వం తగదు

ఉద్యోగులపై జేసీ సురేష్‌బాబు మండిపాటు

రామాయంపేట: విధుల నిర్వహణలో అలసత్వం పనికిరాదని మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ సురేష్‌బాబు ఉద్యోగులకు చురక అంటించారు. గురువారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 11 గంటలైనా ఉద్యోగులు రాకపోవడాన్ని గమనించారు. అరగంట పాటు అక్కడే ఉండి రెవెన్యూ ఉద్యోగులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వేళలు పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. రైతుల భూములకు సంబంధించిన రికార్డులను జాగ్రత్తగా చూడాల్సిన అవసరముందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాలన వేగవంతంగా మారిన నేపథ్యంలో ఉద్యోగులంతా సక్రమంగా పనిచేయాల్సి ఉందన్నారు. బాధ్యతను గుర్తెరిగి విధులు నిర్వర్తించాలని ఆయన సూచించారు.

ఆగని కార్మికుల ఆందోళన

రైతుల అవస్థలు

- నిరసన వీడని విద్యుత్ కార్మికులు
- నిలిచిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు
- పంటలెండిపోయి ఆవేదన చెందుతున్న రైతులు



తూప్రాన్‌లో ట్రాన్స్‌ఫార్మర్‌ను దింపుతున్న రైతులు

మెదక్ రూరల్: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తు కార్మి కుల ఆందోళనతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోతే టీఆర్ కేంద్రాల వద్దకు తీసుకొచ్చి అన్ని పనులు రైతులే చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కాంట్రాక్టు కార్మికులు దీక్షలో ఉండడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాల్లో కాంట్రా క్టు కార్మికులు మూడ్రోజులుగా నిరసన బాట పట్టారు. జిల్లాలోని మెదక్, రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్, పాపన్నపేటలో మరమ్మతు కేంద్రాలు న్నాయి. ఇందులో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వం క్రమబద్ధీకరించకపోవడంతో వారు నిరసనబాట పట్టారు. జిల్లాలో ఐదు కేంద్రాల్లో 160 మంది కాంట్రాక్టు కార్మికులున్నారు. 28ఏళ్లుగా పనులు చేస్తున్నా.. ప్రభుత్వం మాపై వివక్ష చూపిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మాకు న్యాయం చేసేవరకు ఆందోళన విరమించమనిని పీఆర్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు

కార్మికుల ఆందోళన కారణంగా ట్రాన్స్‌ఫార్మర్ మర మ్మతులు నిలిచిపోయాయి. వర్షాలు సమృద్ధిగా కురియకపోవడం వల్ల బోరుబావుల ఆధారంగానే సాగు సాగుతోంది. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు తీసుకొచ్చిన రైతులకు అందుబాటులో ఉన్నవాటిని అధికారులు అందజేస్తున్నారు. ట్రాక్టర్లలో తీసుకొచ్చిన వాటిని కిందకు దింపడం, ట్రాక్టర్లలోకి ఎక్కించుకోవడం రైతులే చేయాల్సి వస్తోంది. రోలింగ్ స్టాక్ అందుబాటులో ఉండడంతో వాటితో ప్రస్తుతం సర్దుబాటు చేస్తున్నా మరో రెండు రోజుల్లో మర మ్మతు కేంద్రాల్లోని రోలింగ్‌స్టాక్ కొరత ఏర్పడనుంది.

ఒక్కరోజే తూప్రాన్‌కు 5 ట్రాన్స్‌ఫార్మర్లు

తూప్రాన్: వర్షాలు కురియక పంటలు ఎండు తున్నాయి. బోర్లపై భారం ఎక్కువ కావడంతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. మర మ్మతులేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. కేంద్రాలకు ట్రాన్స్‌ఫార్మర్లతో వస్తున్న రైతులు దిక్కుతోచక దిగాలు పడుతున్నారు. 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా సంతోషానికి అడ్డుకట్టగా రైతులకు మరో సమస్యగా ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుకు ఇబ్బంది వచ్చింది. విద్యుత్ సంస్థల్లో నాలుగు కేటగిరిల్లో పనిచేస్తున్న 20,903 మందిని క్రమబద్ధీకరించే చర్యలు చేపట్టింది. దీంతో కేంద్రాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు సమ్మెబాట పట్టారు. కార్మికుల సమ్మె చేపట్టడంతో ఇప్పటి వరకు కేంద్రంలో ఉన్న నిలువ ట్రాన్స్‌ఫార్మర్లు రైతులకు అందజేశారు. తూప్రాన్ కేంద్రంలోని నిల్వలు మంగళవారం వరకు పంపిణీ చేశారు. గురువారం ఒక్కరోజే కాళ్లకల్ నుంచి 2, వెల్దుర్తి (రామాంతపూర్) నుంచి 2, శివ్వంపేట (కొత్తపేటతండా) నుంచి ఒకటి కాలిన ట్రాన్స్‌ఫార్మర్‌ను కేంద్రానికి తీసుకొచ్చారు. ఇక్కడ నిలువలు లేకపోవడంతో రైతులు దిగాలు పడుతున్నారు.

ఎంఈవోను తొలగించండి

ఉపాధ్యాయ జేఏసీ నాయకులు

చేగుంట: ఉపాధ్యాయులను మండల విద్యాధికారి గంగాబాయి ఇబ్బందులకు గురిచేస్తుందని ఉపాధ్యాయ జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన చేగుంటలో గురువారం సమావేశం ఏర్పాటు చేసి విలేకరులతో మాట్లాడారు. ప్రతి నెల 25 వరకు ఎస్‌టీవో పరిధిలోని మండల వనరుల బిల్లులు జిల్లా పరిషత్ పాఠశాలలు కార్యాలయానికి చేరినట్లయితే ప్రతి నెల 1వ తేదీన ఉపాధ్యాయుల వేతనాలు వారి ఖాతాల్లో జమవుతాయి. కానీ చేగుంట మండల విద్యాధికారి మొండి వైఖరి కారణంగా 3వ తేదీ డీడీవో సంతకం చేయకపోవడంతో మండల వనరుల కేంద్రంలోని బిల్లులు ఉండిపోయాయి. దీనివల్ల అనేక రకాలైన రుణాలు పొందిన ఉపాధ్యాయుల చెక్కులు బౌన్స్ అయి పెనాల్టీలు కడుతున్నారు. సమావేశంలో యూనియన్ నేతలు విజయసేనారెడ్డి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

యమపురి దారులు!

- బై'పాస్' లేక బలవుతున్న నిండు ప్రాణాలు
- జిల్లా కేంద్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు
- ప్రతిపాదనల దశలోనే మగ్గుతున్న రింగురోడ్డు
- పనిచేయని సిగ్నల్ వ్యవస్థ..తప్పని అవస్థ
- పట్టణంలోని కానరాని ఫుట్‌పాత్‌లు యథేచ్ఛగా ఆక్రమణలు

ఆంధ్రజ్యోతి, మెదక్: జిల్లా కేంద్రంలో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రోడ్డుపై నడిచివెళ్తుంటే ఏవైపు నుంచి వాహనం వచ్చి ఢీకొడుతుందోనన్న భయం పట్టణ ప్రజలను వెంటాడుతోంది. అవసరానికి తగ్గ రహదారులు లేకపోవడం, ఉన్నవాటి విస్తరణలో జాప్యం, బైపాస్ లేకపోవడం వంటి కారణాలతో పట్టణ రోడ్లు రక్తమోడుతున్నాయి. రెండురోజుల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మరణించడం పరిస్థితికి దర్పణం పడుతోంది.

ఇరుకు రహదారులు.. రోడ్లపైనే పార్కింగ్

మెదక్ పట్టణం జిల్లా కేంద్రంగా అవతరించింది. ఏటికేడు జనాభా, పట్టణ విస్తరణతో పాటు వాహనాల రద్దీ పెరుగుతోంది. జిల్లా కేంద్రంగా మారిన తర్వాత ఇది ఎక్కువయింది. పెరుగుతున్న వాహనాలకు తగిన విధంగా రహదారులు లేక సమస్యగా మారింది. దశాబ్దాల క్రితం వేసిన రోడ్లు కావడంతో వాహనదారులే కాకుండా సామాన్యులకూ తిప్పలు తప్పడం లేదు. భారీ వాహనాలు, లారీలు పట్టణం మీదుగా వెళ్తుండడం ప్రజలకు ప్రాణాంతకంగా పరిణమిస్తోంది. హైదరాబాద్ నుంచి బోధన్ వెళ్లాలంటే మెదక్ పట్టణం మీదుగా వెళ్లాల్సిందే. పెద్దపెద్ద కంటైనర్లు, లారీలు వెళ్లాలంటే బైపాస్ రోడ్డు తప్పనిసరిగా ఉండాలి. కానీ ఇక్కడ లేకపోవడంతో పట్టణం నుంచి వెళ్లేటప్పుడు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రెండు రోజుల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. బుధవారం పట్టణానికి చెందిన



మెదక్‌లో పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్

అనసూయ(65) అనే వృద్ధురాలు పోలీస్‌స్టేషన్ సమీపంలో రోడ్డు దాటుతుండగా ట్రాక్టర్ ఢీకొట్టడంతో మృత్యువాత పడింది. గురువారం పతేనగర్‌కు చెందిన ధనలక్ష్మి రాందాస్ చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొనడంతో మరణించింది. ఈ యేడాది మే 19న తారకరామనగర్ కాలనీలో మెదక్-రామాయంపేట రహదారిపై రాఘవేందర్‌రావు అనే ఉద్యోగి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా లారీ ఢీకొని మృతిచెందాడు. చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి.

ప్రతిపాదనల్లోనే రింగురోడ్డు

రోజురోజుకీ వాహనాల సంఖ్య పెరుగుతోంది. కానీ పట్టణంలో ట్రాఫిక్ వ్యవస్థ బాగుపడడం లేదు. పేరుకే జిల్లా కేంద్రమైనా కనీసం ట్రాఫిక్ సిగ్నల్స్ లేని దుస్థితి. ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన సిగ్నల్ వ్యవస్థ నిరుపయోగంగా మారి తుప్పుపడుతోంది. కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి, బోధన్, బాన్సువాడ ప్రజలు హైదరాబాద్‌కు వెళ్లాలంటే మెదక్ మీదుగా వెళ్లాల్సిందే. నిత్యం లారీలు, బస్సులు పెద్దసంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ నేపథ్యంలో పట్టణంలోకి రాకుండా ఊరుబయటి నుంచి హైదరాబాద్‌కు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణం లేకపోవడం శాపంగా మారింది. అసలే రహదారులు ఇరుకుగా ఉండడం.. దానికి తోడు రోడ్లపైనే షాపుల ఎదుట వాహనాల పార్కింగ్‌తో మరీ ఇబ్బందులు రెట్టింపవుతున్నాయి. పట్టణ పరిధిలో ఓ లారీ గానీ, బస్సు గానీ వెళ్తుంటే ట్రాఫిక్ పక్కనుంచి మరో వాహనం వెళ్లలేని విధంగా ఉంటుంది. అదే రింగు రోడ్డు లేదా బైపాస్ రోడ్డు ఉన్నట్లయితే హైదరాబాద్ వెళ్లాల్సిన వారు పట్టణంలోకి రాకుండానే వెళ్లేవారు. పదేళ్ల క్రితం పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మించాలనే ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. కానీ ఇది నేటికీ కార్యరూపం దాల్చలేదు. పాలకులు మారుతున్నా పరిస్థితిలో మార్పు రావడంలేదు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక, జిల్లాల ఏర్పాటు తరుణంలో ప్రతి జిల్లా కేంద్రానికి రింగ్ రోడ్డు నిర్మిస్తామని అప్పట్లో ప్రకటించారు. సీఎం కేసీఆర్ మెదక్ వచ్చిన సందర్భంలో బైపాస్ రహదారి ప్రాముఖ్యతను ప్రస్తావించారు. రహదారి నిర్మాణం కోసం అవసరమైన భూమి సేకరణ కోసం అప్పట్లో డిప్యూటీస్పీకర్ పద్మారెడ్డి సర్వే కూడా చేయించారు. ఇది కూడా ప్రకటనలకే పరిమితమవుతోంది తప్ప చేతల్లో కానరావడం లేదు. బాలానగర్-బోధన్, బొడ్మట్‌పల్లి - ఎల్లుతుర్తి జాతీయ రహదారులుగా మార్చే క్రమంలో పట్టణం అనుకుని బైపాస్ నిర్మాణం జరుగుతుందని ఆశించినా అది నెరవేరడం లేదు. సరే కొత్తగా బైపాస్‌లు, రింగ్ రోడ్లు నిర్మించాలంటే అందుకు పెద్ద మొత్తంలో నిధులు కావాలి. అప్పటిలోగా ఉన్న రోడ్లను బాగు చేస్తారనుకుంటే ఆ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రూ.50 కోట్ల వ్యయంతో పట్టణంలో రోడ్ల విస్తరణ చేపట్టారు. ఇది రెండేళ్లుగా నెమ్మదిగా సాగుతున్నాయి. పాత బస్టాండ్, రాందాస్ చౌరస్తా, హెడ్‌పోస్టాఫీస్, ద్యాన్ చంద్ చౌరస్తా, ఆటోనగర్ వెల్కంబోర్డు ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమే..

- శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నేత, మెదక్



ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వల్లే బైపాస్ రోడ్డు నిర్మాణం జరగడంలేదు. రోడ్డు విస్తరణ కూడా ఆలస్యమవుతుండడం ప్రజలకు ఇబ్బందిగా మారింది. ప్రభుత్వం తక్షణం నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

'ఎత్తిపోతల' ఉత్తిపోతలేనా?

- పుష్కలంగా నీరున్నా మరమ్మతుకు నోచుకోని పైప్‌లైన్, మోటార్లు
- అధికారులకు విన్నవించినా పట్టించుకోని వైనం
- చెరువులోకి నీరు రాక బీడుభూములుగా మారిన పొలాలు
- పంటల్లేక విలవిల్లాడుతున్న రైతన్నలు

కొల్చారం: గత ప్రభుత్వం మంజీర నుంచి చెరువుల్లోకి సాగు నీరందించి పంట పొలాలకు నీరందించాలనే లక్ష్యంతో రూ.వేల కోట్ల నిధులతో ఎత్తిపోతల పథకాన్ని అమలుచేస్తే అధికార యంత్రాంగం మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. కొల్చారం మండలం సంగాయిపేట గ్రామంలో నాలు గేళ్ల క్రితం మంజీర పరివాహక ప్రాంతం నుంచి సంగాయిపేట పెద్ద చెరువు వరకు ఎత్తిపోతల ద్వారా రైతులకు సాగు నీరందించేందుకు రూ. 2.26 కోట్లతో పనులను పూర్తి చేశారు. ఆయకట్టుకు 220 ఎకరాల విస్తీర్ణంతో పంటలకు సాగునీరందించే లక్ష్యంగా పథ కాన్ని ప్రారంభించారు. కానీ నీరు సరఫరా చేసేందుకు ఒక వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేశారు. కొన్ని నెలల నుంచి మోటార్ పైప్‌లైన్ పగిలిపోవడంతో చెరువులోకి నీరు రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో పంటలను సాగు చేసుకుందామంటే ఎత్తిపోతల నుంచి చెరువులోకి నీరు రాకపోవడంతో ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోక పోవడంతో రైతులు పొలాలను బీడుభూములుగా మార్చారు. కొంత మంది రైతులు బోర్లపై ఆధారపడి కొంత సాగు చేసుకున్నారు. మరికొందరు చెరువుపై ఆధారపడిన

పగిలిన పైప్‌లైన్‌కు మరమ్మతు చేయాలి

- కిషన్‌గౌడ్, రైతు



వ్యవసాయం చేసుకుందామంటే చెరువులో నీరు లేక పంటలను పండించలేకపోతున్నాం. రెండు, మూడు నెలల నుంచి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయాలని అధికారులకు ఎన్నోసార్లు విన్నవించాం. వారు పట్టించుకోవడం లేదు.

నీళ్లొస్తాయనుకున్నాం - మల్లయ్య, రైతు



రెండు, మూడు సంవత్సరాల నుంచి వర్షాలు లేక పంటలు పండించక అప్పులపాలయ్యాం. ఈ ఏడు మంజీరాలో పుష్కలంగా నీరున్నా.. నీరందితే పంటలు పండించుకోవచ్చన్న ఆశతో నారుమళ్లు వేశాం. ఎత్తిపోతల పైపులైన్‌కు మరమ్మతు చేయలేదు. అధికార్లకు ఎన్నోసార్లు విన్నవించినా పట్టించుకోలేదు.



సంగాయిపేటలో ఎండిపోయిన చెరువు

రైతుల పంట పొలాలు బీడు భూములుగా మారాయి. గతంలో కొద్దిమేర నీరు రావడంతో 200 ఎకరాల పైచిలుకు పంటలకు సాగు నీరందినా ఈ ఏడాది మంజీరాలో గతం కంటే ఎక్కువగా నీరు ఉన్నప్పటికీ లిఫ్టు ద్వారా నీటిని సరఫరా చేయడంలో అధికారులు, ప్రజాప్రతి నిధులు పట్టించుకోవడం లేదని రైతులు మండిపడు తున్నారు. 2 కిలోమీటర్ల పొడవునా రూ.2.5 కోట్లతో నిర్మించిన ఈ పథకం వృథాగా ఉండడంతో రైతులు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత గ్రామానికి చెందిన జడ్పీటీసీకి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు మొరపెట్టుకుంటున్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కుటుంబాలు అధికంగా ఉన్నాయి. కానీ మంజీరా నుంచి రైతులకు సాగునీరందుతుందన్న ఆశతో పెట్టు బడుల కోసం అప్పులు చేసి ఎరువుల బస్తాలు కొనుగోలు చేశామని చెప్తున్నారు.

సినిమాలు

నర్సాపూర్		రామాయంపేట		మెదక్	
సాయి	పిదా	సంతోష్	నక్షత్రం	సినీమ్యాక్స్	పిదా
శ్రీనివాస	గౌతమ్‌నంద	సాయిరామ్	పిదా	గంగినేని	గౌతమ్‌నంద
		పెద్దశంకరంపేట		సాగర్	నక్షత్రం
		లక్ష్మి	బాహుబలి-2		



పత్తి ఆకుపై తెగుళ్లు సోకిన దృశ్యం

పత్తి పంటకు తెగుళ్లు

రేగోడు : పత్తిపంటకు తెగుళ్ల సోకుతున్నాయి. వర్షాలు లేక పత్తి పంట వాడిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఖరీఫ్‌లో పత్తి పంటను అధికంగా సాగుచేశారు. రేగోడ మండలంలో పెసర, మినుము, కంది, పంటలు బాగా తగ్గిపోయాయి. పత్తినే నమ్ముకొని ఎక్కువగా సాగు చేయగా వర్షాలు లేక వాడిపోతోంది. దీనికితోడు పత్తిపంటకు తెగుళ్లు సోకుతున్నాయి. తెగుళ్ల నివారణకు క్రిమిసంహారక మందులను వాడుకోవాలని వ్యవసాయాధికారి నవీన్‌కుమార్ తెలిపారు. పత్తిపంటకు పిచికారి చేసుకొని మందులను ఏఈవోల సూచనలతో వాడుకోవాలన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు



రామాయంపేటలో దీక్షలు నిర్వహిస్తున్న కార్యకర్తలు

రామాయంపేట: ఏబీసీడీ వర్గీకరణ ఏర్పాటుకు తలపెట్టిన ఎమ్మార్పీఎస్ దీక్షలు రెండోరోజుకు చేరాయి. గురువారంనాడూ దీక్షలు విడలేదు. ఈ పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టేదాకా ఆందోళన వీడమంటూ ఎమ్మార్పీఎస్‌వాదులు స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ వర్గీకరణ అంశాన్ని నాన్చడం తగదని ఎమ్మార్పీఎస్ హెచ్చరించింది.

'కంప్యూటర్‌పై అవగాహన ఉండాలి'



మోడల్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మీసేవా కేంద్రాల ద్వారా ఉచిత శిక్షణ

● జిల్లా కోఆర్డినేటర్ రాజు

రేగోడు : ప్రతి కుటుంబంలో ఒకరికి కంప్యూటర్ అవగాహన కలిగి ఉండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎంజీ దిషా ఆధ్వర్యంలో మీసేవ కేంద్రాల ద్వారా ఉచిత కంప్యూటర్ శిక్షణ నిర్వహిస్తున్నారని మెదక్ జిల్లా పీఎంజీ దిషా కోఆర్డినేటర్ రాజు అన్నారు. గురువారం రేగోడ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణపై అవగాహన కల్పించారు. దేశంలో నగదు లావాదేవీలు ఉండవని ఆన్‌లైన్ చెల్లింపులు ఉంటాయని అన్నారు. భీం, తదితర ఆప్‌ల ద్వారా బిల్లుల చెల్లింపులు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ జయప్రకాశ్, నిశాన్, నిర్వాహకులు శ్రీనాథ్, ఆంజనేయులు, నరేష్, సతీష్ ఉన్నారు.

నడక మూన్నాళ్లే

● ఓ వైపు ధ్వంసమైన రోడ్లు
● మరోవైపు రోడ్లను కప్పేస్తున్న పిచ్చి మొక్కలు
● చోద్యం చూస్తున్న అధికారులు

అల్లాదుర్గం : గ్రామీణ ప్రాంత ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రహదారులు అధికారుల నిర్లక్ష్య వైఖరితో మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. ఫలితంగా ఈ రహదారులపై వాహనచోదకులే కాకుండా బాటసారులు సైతం నరకాన్ని చూస్తున్నారు. అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్-బహిరన్‌దిబ్బ రహదారి అడుగడుగునా ధ్వంసం కావడంతో ముళ్లబాటను తలపిస్తోంది. రహదారి ఇలా ఉంటే రోడ్డు పక్కన ఉన్న పిచ్చిమొక్కలు పెరిగి రోడ్డును కప్పేస్తుండడంతో వాహన చోదకులు ఎదుర్కొంటున్న ఇక్కట్లు వర్ణనాతీతమని ఆయాగ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ రహదారి నుంచి సంగారెడ్డి జిల్లా జోగిపేట, వట్‌పల్లి పట్టణాలతో పాటు బహిరన్‌దిబ్బ మీదుగా రేగోడ్ మండలానికి వెళ్లే ప్రయాణికులు దూరాభారం తగ్గుతుండడంతో ఈ దారిని ఆశ్రయిస్తున్న వాహనచోదకులు నిత్యం ప్రమాదాల బారీన పడుతున్నారని స్థానికులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ముళ్లబాటను తలపిస్తున్న ఈ రహదారిపై వెళ్లే బాటసారులు, పంటపొలాలకు వెళ్లే రైతులకు ఈ దారి నరకాన్ని తలపిస్తోందని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గత సంవత్సరం అల్లాదుర్గం-మెటల్‌కుంట ప్రధాన రహదారిలోని బహిరన్‌దిబ్బ చౌరాస్తా నుంచి సుమారు రెండు, మూడు కిలోమీటర్ల మేరకు ఛిద్రమైన రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టిన అధికారులు భారీగా ధ్వంసమైన ప్రాంతంలో మాత్రం రోడ్డు పనులు చేపట్టక పోవడం విడ్డూరంగా ఉందని వారు విమర్శిస్తున్నారు. పల్లె పల్లెకూ రోడ్డుసౌకర్యం కల్పిస్తామని ప్రకటిస్తున్న ప్రభుత్వం ఇలా ధ్వంసమైన రోడ్డును పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా అధికారులు ఇకనైనా స్పందించి ధ్వంసమైన ఈ రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ధ్వంసమైన బహిరన్‌దిబ్బ-ముస్లాపూర్ రోడ్డు, రోడ్డుపై అడ్డంగా పిచ్చిమొక్కలు

ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

● తెలంగాణ సామాజిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక

మెదక్ రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల రిజర్వేషన్లు వెంటనే పెంచాలని కోరుతూ తెలంగాణ సామాజిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం జిల్లాకలెక్టరేట్‌లో డీఆర్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 93 శాతం జనాభా కలిగిన ఎస్సీ, బీసీ, మైనారిటీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలేదన్నారు. ఎన్నికల సమయంలో అధికారపార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, రైతుసంఘం నాయకుడు లచ్చాగౌడ్, కేవీపీఎస్ బాలనర్సు, ఎన్‌పీఆర్డీ కవిత, రాజు, లోహిత తదితరులు పాల్గొన్నారు.



డీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న ఐక్యవేదిక సభ్యులు

పాఠశాలల్లో ఎస్ఎంసీ సమావేశాలు

పెద్దశంకరంపేట : తట్టు-రూబెల్లా వ్యాధుల నివారణలో భాగంగా గురువారం పలు ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి శంకర చింతల మాట్లాడుతూ తట్టువ్యాధి నివారణ కోసం 17వ తేదీ నుంచి మీజిల్స్ కార్యక్రమం చేపడుతుందన్నారు. 9 నెలల నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఈ టీకా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి గోతులకు మరమ్మతు

అల్లాదుర్గం : అల్లాదుర్గం మండలంలోని చిల్వర్ గ్రామ శివారులోని 161వ జాతీయ రహదారిపై ఏర్పడిన గోతులకు అధికారులు గురువారం మరమ్మతు పనులు చేపట్టారు. ఈ నెల 2న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన జాతీయ రహదారిపై గోతులు అన్న కథనంపై స్పందించిన అధికారులు చర్యలు చేపట్టి గోతులను పూడ్చేశారు. గోతులతో తరచు ప్రమాదాలు సంభవిస్తుండటంతో ఆందోళనకు గురైన ఆయాగ్రామాల ప్రజలు, వాహనచోదకులు అధికారుల చర్యలతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.



161వ జాతీయ రహదారిపై ఏర్పడిన గోతులకు మరమ్మతు పనులు చేపడుతున్న దృశ్యం

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

● జడ్పీటీసీ సభ్యురాలు కంచరి మమతా బ్రహ్మం

అల్లాదుర్గం : తల్లిపాలే బిడ్డకు సురక్షితం, శ్రేయస్కరమని అల్లాదుర్గం జడ్పీటీసీ సభ్యురాలు కంచరి మమతా బ్రహ్మం అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆమె మాట్లాడుతూ పుట్టినబిడ్డకు అరగంట సమయంలో ముర్రుపాలు సేవింపచేయాలని ఈ పాలలో రోగ నిరోధక శక్తి పెంపొందిస్తాయని ఆమె సూచించారు. తల్లిపాలతో బిడ్డలు సంపూర్ణఆరోగ్యవంతంగా ఉంటారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాణమ్మ నర్సింలు, ఏఎన్ఎం యాదమ్మ, ఆయా అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు సంతోష, భారతి, సుజాత, సక్కుబాయి,శివజ్యోతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు

నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

పెద్దశంకరంపేట : వరలక్ష్మీ వ్రతం దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దశంకరంపేటలోని సరస్వతి శిశుమందిర్‌లో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు వీరప్ప తెలిపారు. మహిళలు పెద్దలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



మొక్కను నాటుతున్న అధికారులు, కంపెనీ యాజమాన్యం

పరిశ్రమల్లో పచ్చదనం కనిపించాలి

• ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ

చిన్నశంకరంపేట: హరితహారంలో భాగంగా పరిశ్రమల్లో అధికారులు, యాజమాన్యం మొక్కలను నాటారు. గురువారం మండలంలోని ఆయా పరిశ్రమల్లో మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు పచ్చదనంతో నిండిపోవాలన్నారు. ఖాజాపూర్ కావేరి స్టీల్, చిన్నశంకరంపేట రాధా స్టీల్, మలాని, చందంపేట ఎన్ఎస్ఎన్ ఫార్మా కంపెనీల్లో మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సహదేవ్, ఎంపీడీవో బాల, ఈవోపీఆర్డీ కోటిలింగం, కంపెనీ యాజమాన్యం, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సాయి మందిరంలో అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

చిన్నశంకరంపేట: సాయిమందిరంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. గురువారం మండల కేంద్రంలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో విలేకరి వెంకన్నబాబు సౌజన్యంతో అన్నదాన కార్యక్రమానికి వందలాది మంది భక్తులు హాజరై భోజన తాంబులాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మేడి పెంటయ్య, సత్యనారాయణ, కె. పోచయ్య, వెంకట్ రాములు, ఆకుల రాములు, ఆలయ కమిటీ సభ్యులు జాల శ్యాం, నరేష్ గౌడ్, దర్జి శివుడు, గద్దర్, రవి, మల్లేశం, నవీన్, దాసు, మేడి రాజు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను తీర్చాలని ఆందోళన



ఖాళీ బిందెలతో ఆందోళన నిర్వహిస్తున్న గ్రామస్థులు

హవేళీఘణపూర్: గురువారం మండలపరిధిలోని కూచన్‌పల్లి గ్రామంలోని కొత్తవాడలో నీటి సమస్యను పరిష్కరించాలని ఖాళీ బిందెలతో గ్రామస్థులు ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ కొత్తవాడలోని బోరు మోటార్ కాలిపోయి నెలరోజులైనా మరమ్మతులు చేయించడం లేదని, సర్పంచ్‌ను అడిగినా చేయిస్తామంటున్నారే తప్ప చేయించడం లేద నివాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి మోటార్ మరమ్మతులు చేయించి కాలనీప్రజల నీటిసమస్యను తీర్చాలని కోరుతున్నారు. ఈ ఆందోళన నారాయణ, యాదగిరి, వెంకటి, మంగళి రామకృష్ణ, కృష్ణ, శాంతమ్మ, శేకులు తదితరులు పాల్గొన్నారు.

'ఎస్టీయూ వసంతోత్సవం విజయవంతం చేయాలి'

పెద్దశంకరంపేట : ఎస్టీయూ 70 వసంతాల ఉత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్టీయూ అధ్యక్షుడు బి.శ్రీనివాస్ గురువారం తెలిపారు. రాష్ట్రోపాధ్యాయసంఘం ఆధ్వర్యంలో (ఎస్టీయూ) నిర్వహిస్తున్న ఈ కార్యక్రయాన్ని జిల్లాలోని అందరూ ఎస్టీయూ అభిమానులు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సాయికాంత్‌గౌడ్



నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు రాంచరణ్‌యాదవ్

మెదక్ మున్సిపాలిటీ: కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న విధానాలు ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చోళరాంచరణ్ యాదవ్ అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో వెల్దుర్తి మండలం మంగళపర్తి గ్రామానికి చెందిన సాయికాంత్‌గౌడ్‌ను ఓబీసీ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ జిల్లాఅధ్యక్షుడు చోళ రాంచరణ్‌యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవాత్‌రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్, యం. చంద్రశేఖర్, అర్జున్, సాయిగౌడ్, శంకర్‌గౌడ్, మొబీన్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

'ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి'

హవేళీఘణపూర్: గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ సామాజిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాగౌడ్, కవిత, మల్లేశం తదితరులు ఉన్నారు.

'రేపు నర్సాపూర్‌కు రజకులు తరలాలి'

రామాయంపేట: నర్సాపూర్‌లో తలపెట్టిన జిల్లాస్థాయి సమావేశానికి రజకులు తరలి రావాల్సిందిగా ఆ సంఘం రామాయంపేట మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటి, సిద్దిరాములు పిలుపునిచ్చారు. గురువారం మాట్లా డుతూ రజకుల సమస్యల సాధనకు చేపట్టాల్సిన ఉద్యమ వ్యూహాన్ని రచించనున్నట్లు చెప్పారు. ఈ మేరకు 5వ తేదీ నాటి సమావేశానికి మం డలపరిధిలోని రజకులందరూ హాజరు కావాల్సిందిగా వారు కోరారు. ఈ సమావేశంలో నారాయణ, బజారు పోచయ్య, సత్యనారాయణ ఉన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రజకసంఘం నేతలు

ఎంఈవోను వెంటనే నియమించాలి

• ఎస్టీయూ మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

హవేళీఘణపూర్: హవేళీఘణపూర్, మెదక్ మండలాల ఎంఈవోను వెంటనే నియమించాలని ఎస్టీయూ మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ మండల విద్యాధికారి లేకపోవడం వలన జూలై నెలకు సంబంధించిన ఉపాధ్యాయుల వేతనాలు పీఆర్సీ ఏరియర్స్ రాలేదని ఎప్పుడు ఎంఈవోను నియమిస్తారో.. వేతనాలు ఎప్పుడు వస్తాయోనని ఉపాధ్యాయులు అయోమయ స్థితిలో ఉన్నారన్నారు. అసలే పండగల సీజన్ కావడంతో జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ఎంఈవోను నియమించి ఉపాధ్యాయుల సమస్యలను తీర్చాలని ఎస్టీయూ నాయకులు యాదవరెడ్డి, సిద్దిరాములు, కిష్టయ్య, శ్రీనివాస్ తదితరులు కోరుతున్నారు.

'కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి'



మెదక్‌లో రిలేనిరాహార దీక్షల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు

మెదక్ రూరల్: ప్రస్తుత వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు రెండోరోజుకు చేరాయి. మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో గురువారం సాగిన రిలేదీక్షల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజు, అధి కార ప్రతినిధి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టే వరకు ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షల్లో ఎమ్మార్పీఎస్ నాయ కులు కుమార్, మహేష్, అజయ్, రాజు, నాని, దేవయ్య, పోచయ్య, ప్రభుదాస్ తదితరులు కూర్చున్నారు.

'ట్రాఫిక్ నియమాలను పాటించాలి'



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ శ్రీకాంత్

హవేళీఘణపూర్: వాహనదారులందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని మెదక్-బోధన్ రహదారిలో వాహనాలను తనిఖీ చేశారు. వాహనానికి సంబంధించిన ఆర్సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర వాటిని పరిశీలించి సరిగా లేకుంటే జరిమానాలు విధించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనచోదకులకు సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హె చ్చరించారు. ఈ తనిఖీలో సిబ్బంది తాహెర్‌అలి, రవీందర్, రాములు, ఇస్మాయెల్ పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

• జడ్పీటీసీ లావణ్యారెడ్డి



మొక్కను నాటుతున్న జడ్పీటీసీ లావణ్యారెడ్డి

హవేళీఘణపూర్: మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాలని జడ్పీటీసీ లావణ్యారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కూచన్‌పల్లి ఉన్నతపాఠశాల ఆవరణలో 70 కొబ్బరి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు భవితకు మార్గాలు.. మొక్కలను నాటి మహావృక్షాలయ్యే వరకు సంరక్షిస్తేనే మేలు జరుగుతుందని, అడవుల శాతం తగ్గడంతో మనం హరితహారంలో మొక్కలు నాటుతున్నామని గుర్తుచేశారు. అడవులు బాగా ఉంటే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు. అంతేకాకుండా నీటి వసతి ఉన్నచోట మాత్రమే మొక్కలను నాటడం వల్ల వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, ఎంపీటీసీ ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఫరీద్‌పూర్ సర్పంచ్ బ్రహ్మం, టీఆర్ఎస్ నాయకులు గోపాల్‌గౌడ్, కిష్టయ్య, శ్రీనివాస్‌రెడ్డి, దేవాగౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో పోలీస్ చట్టం అమలు

మెదక్ క్రైం: జిల్లాలో నెలరోజుల పాటు 30(ఏ) పోలీస్‌చట్టం 1851 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ చందనాదీప్తి ఓ ప్రకటనలో తెలిపారు. నెలరోజుల పాటు జిల్లావ్యాప్తంగా ఎక్కడా కూడా ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు, సభలు, సమావేశాలు పోలీసుల అనుమతి లేకుండా నిర్వహించరాదని చెప్పారు. ప్రజాధనానికి నష్టం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిదులు, వివిధ సంఘాల నాయకులు సహకరించాలని ఆమె కోరారు.

108లో ప్రసవం : మగబిడ్డకు జననం

మెదక్ రూరల్: పురిటి నొప్పులతో ఉన్న గర్భిణిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే అంబులెన్స్‌లో పండంటి మగబిడ్డ జన్మించిన ఘటన గురువారం జరిగింది. పాపన్నపేట మండలం నామాపూర్‌కు చెందిన గర్భిణీ ప్రవీణకు పురిటి నొప్పులు వచ్చాయి. 108కు సమాచారం అందించడంతో వెంటనే గర్భిణీ ప్రవీణను అంబులెన్స్‌లో మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యంలోనే మంబోజిపల్లి శివారులో ప్రవీణ బాబుకు జన్మనిచ్చినట్లు 108 ఈఎంసీ చంద్రశేఖర్ తెలిపారు. తల్లీబిడ్డ క్షేమంగానే ఉన్నట్లు వివరించారు. అంబులెన్స్‌లో సిబ్బంది ఉన్నారు.

'రుబెల్లా' టీకాలపై పేరెంట్స్‌కు అవగాహన

కౌడిపల్లి: చిన్నారులకు రుబెల్లా టీకాలు ఖచ్చితంగా వేయించాలని వైద్యులు సూచించారు. గురువారం కౌడిపల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో వైద్య సిబ్బంది డీలాయమ్మ మాట్లాడుతూ 9నెలల నుంచి 15సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలకు రుబెల్లా టీకాలు వేయించడంలో తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. గతంలో గ్రామాల్లో తట్టువ్యాధికి వ్యాక్సిన్ ఇచ్చేవారని, నేడు రుబెల్లా టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి అన్ని గ్రామాల్లో బాలబాలికలకు రుబెల్లా టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాములు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో

నర్సాపూర్‌రూరల్: విద్యార్థులకు తప్పనిసరిగా మీసిల్స్ రుబెల్లా టీకా వేయించాలని ఉపాధ్యాయులు సూచించారు. గురువారం మండలంలోని అన్ని పాఠశాల్లో రుబెల్లా టీకాలపై విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా రుబెల్లా టీకా వేయించాలని వారు సూచించారు.



కౌడిపల్లి ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులకు సూచనలిస్తున్న వైద్య సిబ్బంది



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

చిలప్‌చెడ్: మండలంలోని సీలాంపల్లి గ్రామానికి చెందిన చింతల కిష్టయ్యకు సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అందజేశారు. కిష్టయ్య కుమార్తె శిరీషకు కొన్ని సంవత్సరాలుగా నోటిలోని దవడలు, పళ్లు అరిగిపోయి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నందున వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. కాగా గురువారం కిష్టయ్యకు సీఎం సహాయ నిధి నుంచి మంజురైన లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు నర్సింహరెడ్డి, ఎంపీటీసీ ధర్మారెడ్డి, భిక్షపతి తదితరులున్నారు.

రెవెన్యూ యంత్రాంగంలో కదలికలు

● కబ్జాదారులకు నోటీసులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కౌడిపల్లి: '80ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా' అనే శీర్షికన ఆంధ్రజ్యోతి ప్రచురించిన వార్తకు రెవెన్యూ యంత్రాంగంలో కదలికలు మొదలయ్యాయి. గురువారం డిప్యూటీ తహసీల్దార్ శ్రీశైలం నాగ్సాన్‌పల్లి శివారులోని సర్వే నెంబరు 92, 93, 94లో 80 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడిన ఫౌల్ట్రీ యజమానికి నోటీసులు ఇచ్చారు. అదేవిధంగా 93, 94 సర్వే నెంబరులోని ప్రభుత్వ భూముల్లో పట్టాలు పొందిన రైతులకు కూడా నోటీసులను అందజేశారు. కబ్జాలో ఉన్న భూముల వివరాలను వెంటనే రెవెన్యూ కార్యాలయంలో అప్పగించాలని ఆదేశాలు జారీ చేశారు. వీఆర్‌వో మధుసూదన్‌రావు ఆ గ్రామంలో ఉన్న కబ్జాదారుల వివరాలను పరిశీలించారు. నోటీసులు అందుకున్న పలువురు రైతులు హుటాహుటిన రెవెన్యూ కార్యాలయానికి తరలివచ్చి నోటీసులను అధికారులకు అప్పగించారు. భూముల వివరాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీశైలం ఆంధ్రజ్యోతితో పేర్కొన్నారు.

'ఎస్సీ వర్గీకరణపై స్పష్టతనివ్వాలి'

నర్సాపూర్‌రూరల్: ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం నాన్చివేత దోరణి విడనాడాలని ఎంఎస్‌ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి సింహాచలం డిమాండ్ చేశారు. గురువారం నర్సాపూర్‌లోని డీఎస్‌ఆర్ కళాశాలలో ఎంఎస్‌ఎఫ్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేస్తూ ఈనెల 11న విద్యాసంస్థల బంద్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చేంద్ర, రమేశ్, నర్సింలు, అనిల్‌కుమార్, ప్రమోద్‌కుమార్, అర్జున్‌కుమార్, సుధాకర్, ప్రభాకర్, యాదగిరి, నరేష్, తరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థినులకు అవగాహన

శివ్వంపేట: శివ్వంపేట పంచాయతీ మధిర గ్రామమైన గూడూర్ కస్తూర్బాగాంధీ పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో గురువారం ఎస్ఐ గంగరాజు విద్యార్థినులకు ర్యాగింగ్, మహిళలపై వేధింపు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీటీం ఇన్‌చార్జి యాదాగౌడ్, పాఠశాల ప్రత్యేక అధికారి మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని సమ్మె

నర్సాపూర్‌రూరల్: ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రంలో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని నర్సాపూర్ పట్టణంలోని ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రంలో గురువారం కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20సంవత్సరాల నుంచి ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రంలో పనిచేస్తున్నామని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 2006లో నోటిఫికేషన్‌లో అర్హత పొందిన ఎస్‌పీఎం కార్మికులు ఇంటర్వ్యూలో పాస్ అయినా ఈపీఎస్, ఈఎస్ఐ లేదనే సాకుతో ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. 20సంవత్సరాలుగా వెట్టిచాకిరి చేస్తున్నామని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్‌పీఎం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

పెన్షన్ విధానంపై ఉపాధ్యాయుల నిరసన

నర్సాపూర్: నూతన పెన్షన్ విధానాన్ని నిరసిస్తూ టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నర్సాపూర్ ఎంఈవో కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం స్థానంలో పాత పెన్షన్ విధానం అమలయ్యే వరకు తమ పోరాటం సాగుతుందన్నారు. అందులో భాగంగా ధర్నాలు, ర్యాలీలు, ఇతర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. మోడల్, రెసిడెన్షియల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు జారీ చేయాలని, తెలుగు, హిందీ, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని, జీవో 223ను రద్దు చేసి స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సామ్యానాయక్, ఉపాధ్యాయ నాయకులు గణేష్, రాజు, కిరణ్, కుమార్, రమేశ్, జేత్య, రాములు, శివశంకర్, బాలలక్ష్మి, రాంబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎంఈవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

కనీస వేతనాలు ఇవ్వడం లేదని డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు వినతి



వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

శివ్వంపేట: మండలంలోని చండి శివారులో సీజంటా ఇండియా ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని సంగారెడ్డి లేబర్ డిప్యూటీ కమిషనర్‌కు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎ.మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజంటా ఇండియా ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, కార్మిక చట్టాలను ఉల్లంగిస్తున్నారని, యాజమాన్యంపై, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బాల్‌రాజ్, కృష్ణ, వెంకటేశ్, మహేష్, ఆంజనేయులు, నర్సింలు, శ్రీనివాస్, దుర్గ్యా, తదితరులు పాల్గొన్నారు.

'దొంతి'లో తల్లిపాల వారోత్సవాలు

శివ్వంపేట: మండలంలోని దొంతి గ్రామంలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కౌసల్యాదేవి, ఎంపీటీసీ పిట్ల లక్ష్మీసత్యనారాయణ హాజరై మాట్లాడారు. పుట్టిన ప్రతి బిడ్డకు అరగంటలో ముర్రుపాలు తాగిస్తే రోగనిరోధక శక్తి లభిస్తుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకుంటే మగబిడ్డ పుడితే 12వేలు, ఆడబిడ్డ పుడితే 13వేలతో పాటు పదమూడు వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్టు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు హేమలత, జ్యోతి, తహిమానిస్సా, ఏఎన్‌ఎం మరియమ్మ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



వారోత్సవాల్లో మాట్లాడుతున్న ఎంపీడీవో కౌసల్యాదేవి

మండలంలో హరితహారం



మొక్కలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ లక్ష్మణ్

చిలప్‌చెడ్: మండలంలోని బండపోతుగల్, రహీంగూడ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల వద్ద హరితహారంలో భాగంగా గురువారం మొక్కలను నాటారు. అదేవిధంగా సోమక్కపేట గ్రామంలో సర్పంచ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఇంటింటికి ఐదు మొక్కల చొప్పున 2,500 మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలను సంరక్షించాలన్నారు. వృక్షాలు లేకుంటే మానవాళికి మనుగడ లేదన్నారు.

బీవీఆర్‌ఐటీ కాలేజీలో టీజీవీఎస్ ధర్నా



బీవీఆర్‌ఐటీ కాలేజీ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులు

నర్సాపూర్: పట్టణ సమీపంలోని బీవీఆర్‌ఐటీ కాలేజీ వద్ద తెలంగాణ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. టీజీవీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి, ఓసి విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు హరికాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలేజీ ప్రాంగణంలో నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజీ హాస్టల్‌లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవని, ఆన్‌లైన్ ద్వారా సీట్లను భర్తీ చేయాల్సి ఉండగా, అందుకు విరుద్దంగా పెద్దమొత్తంలో ఫీజులు వసూలు చేసి ముందే భర్తీ చేశారని వారు ఆరోపించారు.

సినిమాలు

తూప్రాన్	
వేంకటేశ్వర	ఫిదా
వెల్దుర్తి	
పావని	నక్షత్రం

మిషన్‌భగీరథ పైపులైన్ల పరిశీలన

చేగుంట: మిషన్‌భగీరథ పైపులైన్ల పనులు నాసిరకంగా చేశారని చిట్టోజిపల్లి గ్రామస్థులు ఎమ్మెల్యే రామలింగారెడ్డికి ఫిర్యాదు చేయగా తహసీల్దార్ విజయలక్ష్మి టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంగళ్‌రావుతో కలిసి గురువారం పరిశీలించారు. మండలంలోని చిట్టోజిపల్లి గ్రామంలో బుధ వారం దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి సబ్‌స్టేషన్ స్థల పరిశీలనకు వెళ్లగా మిషన్‌భగీరథ పైపులైన్ పనులపై గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే తహసీల్దార్‌ను ఆదేశించడంతో గురువారం పను లను ఆమె పరిశీలించారు. కాగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని విజయలక్ష్మి సూచించారు.

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

వెల్దుర్తి: ఆటో, బైక్ ఢీ కొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన వెల్దుర్తి సమీపంలోని ఎల్కపల్లి గ్రామానికి వెళ్లే రహదారి వద్ద గురువారం జరిగింది. మండలంలోని బండపోచాన్‌పల్లికి చెందిన మంగళి భూషనం ఉదయం ఎంజలాల్‌పూర్‌కు పని నిమిత్తం వెళ్లి తిరిగి వెల్దుర్తికి వస్తున్న క్రమంలో ఎల్కపల్లి మూలమలుపు వద్ద ఆటో ఢీ కొనగా భూషనానికి తీవ్ర గాయాలై, కాలు నుజ్జునుజ్జు కావడంతో చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలు

తూప్రాన్: మద్యం సేవించి వాహనాలు నడిపి పోలీసులకు పట్టుబడిన ముగ్గురికి జైలు శిక్ష విధిస్తూ గురువారం మెదక్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి అన్నపూర్ణ తీర్పునిచ్చినట్లు తూప్రాన్ ఎస్ఐ పరశురాం తెలిపారు. పట్టణంలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో శివ్వంపేట మండలం దొంతికి చెందిన సురేష్, హైదరాబాద్‌కు చెందిన సాయికిషోర్, తూప్రాన్‌మండలం నాగులపల్లికి చెందిన యాదవరెడ్డిలు పట్టుబడినట్లు తెలిపారు. ముగ్గురిని మెదక్ మొబైల్ కోర్టులో హాజరు పరచగా సురేష్, సాయికిషోర్‌లకు 3రోజుల జైలు రూ.వెయ్యి వంతున జరిమాన, యాదవ రెడ్డికి 4రోజుల జైలు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి అన్నపూర్ణ తీర్పునిచ్చినట్లు ఎస్ఐ పరశురాం పేర్కొన్నారు.

ఎస్పీఎం ఏఈకి సమ్మె నోటీసు

తూప్రాన్: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు రిపేరుసెంటర్ ఎస్పీఎం ఏఈ శ్రీనివాస్‌కు గురువారం సమ్మె నోటీసును అందజేశారు. విద్యుత్ సంస్థలో కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తున్నందున తమను కూడా క్రమబద్ధీకరించాలని కార్మికులు ఎస్పీఎం ఏఈ శ్రీనివాస్‌కు నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు యశ్వంత్‌రెడ్డి, నాయక్, గణేష్‌గౌడ్, మహేందర్ తదితరులున్నారు.

తట్టు వ్యాధి నివారణకు టీకాలు

వెల్దుర్తి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు తట్టు ఇతర వ్యాధులు రాకుండా టీకాలు పంపిణీ చేస్తున్నామని వైద్యురాలు శైలజ తెలిపారు. గురువారం వెల్దుర్తిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు తట్టు వ్యాధి రాకుండ టీకాలను వేశారు. ఈ నెల 15వరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తట్టు వ్యాధి నివారణ టీకాను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మనోహరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ దీక్షలు

మనోహరాబాద్ (తూప్రాన్): ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం దీక్షలు చేపట్టారు. మనోహరాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం వద్ద చేపట్టిన దీక్షలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించేందుకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆసెంబ్లీలో తీర్మానం చేసి, అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు ఎన్నెల్లి సుధాకర్, జిల్లా కార్యదర్శి చెట్లపల్లి యాదగిరి, రావెల్లి కృష్ణ, నాచారం అశోక్, బక్క శ్రీకాంత్, తాడేపు సత్తయ్య, వడ్డెపల్లి నర్సయ్య, జంగం భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పాఠశాల పేరెంట్స్ కమిటీ కన్వీనర్‌గా చంద్రమౌళి

చేగుంట: చేగుంటలోని మోడల్‌స్కూల్ పేరెంట్స్ కమిటీ కన్వీనర్‌గా చంద్రమౌళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చేగుంటలోని మోడల్ పాఠశాల ఆవరణలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. 6వ తగరతి నుంచి ఇంటర్మీడియట్ వరకు గల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కమిటీకన్వీనర్‌గా చంద్రమౌళిని ఎన్నుకోగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ గౌస్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.

కులవృత్తుల అభివృద్ధికి పెద్దపీట

• ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వెల్దుర్తి: బంగారు తెలంగాణ సాధన లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తులకు పెద్దపీట వేస్తున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని దామరంచ గ్రామంలో 46 యూనిట్లకు గానూ 966 గొర్రెలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. అందులో భాగంగానే గీత కార్మికులు, మత్స్యకారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో 1331 యాదవ కుర్మ సంఘాలను గుర్తించామని, అందులో తొమ్మిది వేల యూనిట్లకు గొర్రెలను అందజేస్తున్నామని తెలిపారు. సీఎం చేస్తున్న ఈ కార్యక్రమాల వల్ల గొర్రెలకు డిమాండ్ పెరిగిందన్నారు. యాదవ సంఘాలకు ప్రోత్సాహంగా కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో మాంసం కొరత ఉండడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, ఈ గొర్రెల పెంపకం ద్వారా మనమే ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తామన్నారు. దీంతో గొల్లకుర్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. డబుల్‌బెడ్రూంలు వెల్దుర్తికి 50, దామరంచకు 30అదనంగా ఇస్తున్నామని తెలిపారు. ధర్మారం గ్రామానికి చెందిన రైతు పెంటయ్య ఒకటిన్నర ఎకరాల పట్టాభూమిని ప్రభుత్వం నిర్మించే డబుల్‌బెడ్‌రూంకు ఇస్తున్నారని, అతనికి కూడా ఒక డబుల్‌బెడ్రూంను మంజూరు చేస్తామని తెలిపారు. కుకునూర్‌లో 50 ఇళ్లు మంజూరు చేశామని, స్థల సేకరణ జరపాలని తహసీల్దార్ రాజేశ్వర్‌రావును ఆదేశించారు. ఈనెల 7న మండలంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మంత్రి హరీశ్‌రావు పర్యటన ఉంటుందని, డబుల్ బెడ్రూంల నిర్మాణానికి శంకుస్థాపన, నిర్మాణమైన కళాశాల భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తారని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లక్ష్మి, ఎంపీడీవో క్రిష్ణన్, గ్రామ సర్పంచ్ శాతమ్మ, తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, గొల్లకుర్మ సంఘం అధ్యక్షుడు ఎల్లయ్య, మండల పశువైద్యాధికారి రేఖ, ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్, సర్పంచులు మోహన్‌రెడ్డి, విజయసత్యంగౌడ్, నాయకుడు ప్రతాప్‌రెడ్డి, కార్యకర్తలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.




దామరంచలో గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం

• ఎంపీపీ అల్లిరమ

చేగుంట: తల్లిపాలే చిన్నారులకు శ్రేయస్కర ఆహారమని చేగుంట ఎంపీపీ అల్లిరమ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని మండలకేంద్రమైన చేగుంటలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీపీ అల్లిరమ మాట్లాడుతూ బిడ్డపుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టాలని, ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉందన్నారు. చిన్నపిల్లలకు రోగాలు రాకుండా తల్లిపాలు కాపాడతాయన్నారు. ఈ వారోత్సవాల్లో తల్లిపాల విశిష్టతను తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు తహసీల్దార్ విజయలక్ష్మి, ఈవోపీఆర్డీ ఉమాదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మీనర్సమ్మ, ఈవో భిక్షపతి, వనితక్లబ్ అధ్యక్షురాలు సంధ్యారాణి, మాజీ ఎంపీపీ గోవిందరెడ్డి, అంగన్‌వాడి కార్యకర్తలు రేణుక, పద్మ, సుగుణ, వాణి, స్వర్ణలత పాల్గొన్నారు.



చేగుంటలో మాట్లాడుతున్న ఎంపీపీ అల్లిరమ

తూప్రాన్ అంగన్‌వాడీ కేంద్రంలో

తూప్రాన్: పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల విశిష్టతను తెలియజేశారు. తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టమైనవని, దీంతో పిలల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయకుమారి, అంగన్‌వాడీ టీచర్లు ఇందిరాలు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో మోసాలకు చెక్



తూప్రాన్ తహసీల్దారు కార్యాలయంలో ఉన్న ఎలక్ట్రానిక్ కాంటాలు, రీడింగ్ బాక్సులు

తూప్రాన్‌రూరల్: తూప్రాన్, మనోహరబాద్ మండలాల్లోని రేషన్ షాపులకు సరుకులను తూకం వేయడానికి ఎలక్ట్రానిక్ కాంటాలను అందజేశారు. రెవెన్యూ అధికారులు గురువారం 42 మంది రేషన్ డీలర్లకు వేయింగ్ మిషన్, మీటర్ రీడింగు యంత్రాలను అందజేశారు. దీంతో బాట్లు, గొలుసుల కాంటాల సాయంతో తూకం వేసే పద్దతులకు స్వస్తి పలికినట్లయింది. ఇక నుంచి రేషన్ కార్డుదారులే షాపుకు వచ్చి వేలిముద్రలు వేస్తేనే సరుకులు పంపిణీ అవుతాయి. ఎలక్ట్రానిక్ కాంటాలు వాడుకలోకి రావడంతో ఇక రేషన్ షాపుల్లో జరిగే అక్రమాలకు, మోసాలకు చెక్ పెట్టడానికే ప్రభుత్వం ఈ విధానం అమలులోకి తెచ్చింది. సరుకులను తీసుకోవడానికి వేలిముద్రను రేషన్ కార్డులో ఉండే సభ్యుల్లో ఎవరు పెట్టాలన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదని అధికారులు తెలిపారు.

చేగుంటలో

చేగుంట: రేషన్ డీలర్లకు తూకం యంత్రాలను గురువారం తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టం చేసే కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను గురువారం తహసీల్దార్ విజయలక్ష్మి అందజేశారు. రేషన్‌డీలర్లు తమ రేషన్ దుకాణాల్లో గతంలో వాడిన కాంటాలను వాడకుండా ప్రభుత్వం అందించిన ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలనే వాడాలని, ఈ-పాస్ యంత్రాల్లో రేషన్ లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకున్నాకే సరుకులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేషన్‌డీలర్ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సుధాకర్, ఖాజా మియా, జనార్దన్‌రెడ్డి, భిక్షపతితో పాటు రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

దండుపల్లిని పంచాయతీగా ప్రకటించాలి

• ఎంపీడీవోకు గ్రామస్థుల వినతి

తూప్రాన్: మనోహరాబాద్ పంచాయతీ పరిధిలోని దండుపల్లిని గ్రామపంచాయతీగా ప్రకటించాలని శుక్రవారం తూప్రాన్ ఎంపీడీవో శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. దండుపల్లి వివేకానంద యూత్, వార్డు సభ్యులు శుక్రవారం సర్పంచ్ సందా సోములుయాదవ్‌కు కూడా విన్నవించుకున్నారు. దండుపల్లి పంచాయతీలో 1150 మంది జనాభా ఉండగా, 594 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. జాతీయ రహదారి 44పై ఉన్న దండుపల్లిలో పంచాయతీ ఏర్పాటు చేసేందుకు కావలసిన సదుపాయాలు ఉన్నట్లు తెలిపారు. మనోహరాబాద్ నుంచి రేషన్ సరుకులు తెచ్చుకోడానికి, పంచాయతీ పనుల కోసం వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు వినతిలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి 500 జనాభా కలిగిన తండాలను, వెయ్యి జనభా కలిగిన గ్రామాలను పంచాయతీలుగా చేస్తామని ప్రకటించినందున పక్కనున్న పిట్టలవాడను కలిపి దండుపల్లిని పంచాయతీగా చేయాలని కోరారు.



ఎంపీడీవో శ్రీనివాస్‌రావుకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు

ఎంఎన్‌జేలో అధునాతన పరికరాలు

- ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- ప్రారంభమైన సేవలు

ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో అధునాతన పరికరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటి సేవలు ప్రారంభమయ్యాయి. కేన్సర్ వ్యాధి తీవ్రతను బట్టి ఇదివరలో రోజుల తరబడి.. వందసార్లు చికిత్స చేసుకునే వారు ఈ కొత్త మిషన్ల ద్వారా ఒకటి లేదా రెండుసార్లు చేయించుకుంటేచాలని వైద్యులు పేర్కొంటున్నారు.

- నాంపల్లి



డిజిటల్ మమోగ్రఫీ మిషన్..

జర్మనీలో తయారు చేసిన ఈ పరికరాన్ని ప్రభుత్వం రెండు కోట్లు ఖర్చుపెట్టి ఇక్కడికి తీసుకొచ్చింది. ఈ మెషిన్ మహిళలకు సంబంధించిన రొమ్ము కేన్సర్‌ను త్వరగా నిర్ధారిస్తుంది. రోజుకు సుమారు 50మంది వరకు రోగులు పరీక్ష చేసుకునే సామర్థ్యం కలిగి ఉం టుంది. రొమ్ముకు సంబంధించిన అన్ని రకాల చికిత్సలు చేసుకోవచ్చు.



ట్రుబిన్ మిషన్..

అమెరికా సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దిన ఈ ఆధునాతన యంత్రం తొలిసారిగా రోగుల సౌకర్యార్థం తీసుకొచ్చారు. దీని ఖరీదు రూ.15కోట్లు. దీనికి నిరవధికంగా 24గంటలపాటు పనిచేసే సామర్థ్యం ఉంటుంది. రోగి శరీరంలో గడ్డలను పసిగట్టడం ఈ మిషన్ ప్రత్యేకత. రేడియోథెరపీ ద్వారా స్టిరియోక్టివ్ సర్జరీ చేయవచ్చు. ఇదివరలో వేరే మిషన్లలో 50రోజులుగా చికిత్సలు తీసుకునే వారు ఈ యంత్రం ద్వారా కేవలం రెండు, మూడుసార్లు తీసుకుంటే సరిపోతుంది.

లాండ్రీ మెక్‌నైజ్ మిషన్..

ఆస్పత్రి చరిత్రలో తొలిసారిగా లాండ్రీ మెక్‌నైజ్ మిషన్‌ను బిగించారు. ఇది ఆస్పత్రికి సంబంధించిన మంచాలపై పరుపులు, సిబ్బంది దుస్తులను నీళ్లలో ఉతకడం, బయటికి తీయడం, ఆరేయడం వంటి పనులు చేస్తుంది. ఒకేసారి సుమారు 70కిలోల బరువు గల దుస్తులను తక్కువ వ్యవధిలో పిండడం, అరేయడం ఈ యంత్రం ప్రత్యేకత. వీటికి అసవరమైన నీళ్లను అందించేందుకు పైన ప్రత్యేక నీళ్ల సంపును నిర్మించారు. అక్కడి నుంచి నీళ్లు లాండ్రీకి సరఫరా అవుతున్నాయి. రోగులకు సంబంధించిన దుస్తులు కూడా ఇక్కడే ఉతుకుతారు.

కాంపొనెంట్ సపరేటర్ మిషన్..

కాంపొనెంట్ సపరేటర్ మిషన్ బ్లడ్ కేన్సర్ రోగులకు త్వరితంగా చికిత్స అందిస్తోంది. వ్యాధిగ్రస్థులకు రక్త మార్పిడి చేసుకోవచ్చు. బ్లడ్ బ్యాంక్‌కు ఎంతగానో ఉపయోగంగా ఉంటుంది. రోజూ సుమారు 200 మందికి చికిత్స అందించవచ్చు. ఓ దాత విరాళం ద్వారా ఈ మిషన్‌ను తీసుకొచ్చారు.



రోగులకు మెరుగైన సేవలు

ఆస్పత్రిలో పేద రోగుల సౌకర్యార్థం కోట్ల రూపాయల వ్యయంతో సరికొత్త యంత్రాలు ఏర్పాటు చేశాం. వీటి ద్వారా రోగులకు త్వరితంగా, మెరుగైన వైద్యసేవలందిస్తాం. ఈ యంత్రాల స్థాపన ఆస్పత్రి చరిత్రలో కనీవినీ ఎరుగని విషయం. పెరుగుతున్న రోగులకు త్వరితంగా చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. అదనంగా విభాగాల ఏర్పాటు నేపథ్యంలో కావాల్సిన సిబ్బంది భర్తీ ప్రక్రియ త్వరలో జరుగుతుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చింది.

- డాక్టర్ జయలత, ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రి డైరెక్టర్

కార్పొరేట్ స్థాయిలో గాంధీ ఆస్పత్రి

- కొత్తగా 65 మంచాలు
- ప్రారంభానికి సిద్ధమవుతున్న సెంట్రలైజ్‌డ్ ఐసీయూ సెంటర్
- 11న ప్రారంభించనున్న గవర్నర్

గాంధీ ఆస్పత్రి అనగానే వైద్యం బాగుంటుందా? అక్కడికి వెళితే సకాలంలో వైద్యం అందుతుందా? అంటూ అందరికీ అనుమానాలే. ప్రస్తుతం అలా కాదని అనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో గాంధీ ఆస్పత్రిని కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేస్తోంది. కొత్త వైద్య పరికరాలు తెచ్చేందుకు నిధులు కేటాయించింది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సెంట్రలైజ్‌డ్ ఐసీయూ సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. దీన్ని ఈ నెల 11న తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ ప్రారంభిం చనున్నారు.

- అడ్డగుట్ట



కొత్తగా ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంట్రల్‌లైజ్ వార్డు



రోగులకు సకాలంలో వైద్యం..

తెలంగాణలో అతిపెద్ద సర్కారు ఆస్పత్రిగా సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి పేరు. 1100 మంచాలు కలిగిన ఆస్పత్రిలో రోగుల సంఖ్య 1800మందికి పెరగడంతో ప్రభుత్వం అదనంగా మంచాలు ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. గాంధీకి వచ్చే రోగులకు పూర్తి స్థాయిలో వైద్యం అందించడాన్ని వైద్య ఆరోగ్య శాఖ సవాల్‌గా తీసుకుంది. గాంధీ ఆస్పత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి పదుల సంఖ్యలో ఆకస్మిక తనిఖీలు చేసిన సంఘటనలు ఉన్నాయి. ముఖ్యంగా ఓ రోజు మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ఉదయం 9గంటల నుంచి రాత్రి ఏడుగంటల వరకు ఆస్పత్రిలో జరుగుతున్న వైద్య సేవలను పర్యవేక్షించారు.

11న ఐసీయూ వార్డు ప్రారంభం..

గాంధీ ఆస్పత్రి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. హైదరాబాద్‌లో ఉన్న కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉండే విధంగా గాంధీ ఆస్ప త్రిలో అత్యవసర విభాగంపైన నాలుగో అంతస్థులో సరికొత్త వైద్య పరికరాలు, వార్డులు, సెంట్రలైజ్‌డ్ వార్డులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సెంట్రలైజ్‌డ్ వార్డులో 65 మంచాలు ఏర్పాటు చేశారు.

రోగికి సేవలు ఇలా..

ఐసీయూ వార్డులో చికిత్స పొందుతున్న రోగికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. రోగి పడుకునే మంచం వద్ద రోగి కేషీటు పెట్టుకునేందుకు టేబుల్, ఐసీయూ మానిటర్(కంప్యూటర్) మందులు దాచుకునేందుకు చిన్న బీరువా, అటెండర్ కుర్చీ, ఆక్సిజన్, వాక్యూం జారో వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశారు. త్వరలో మరో 45 సెంట్రలైజ్‌డ్ మంచాలు ప్రారంభం కానున్నాయి.

ఆస్పత్రిలో అభివృద్ధి జరుగుతోంది..

గాంధీ ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం. దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. కొత్తగా 65 సెంట్రలైజ్‌డ్ మంచాలు ఈ నెల 11న గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయి. చాలా కేసులు కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటారు. కానీ చివరి దశలో వైద్యం అందక చాలా మంది రోగులు గాంధీకి వస్తున్నారు. ఇక్కడ అరుదైన వైద్య పరికారలు, ప్రొఫెసర్లు ఉన్నారు. ప్రతి రోగి గాంధీలో చూపించు కుంటే సరైన వైద్యం అందుతుంది. రూ.2.8కోట్ల రూపాయల వ్యయంతో ఐసీయూ వార్డు సిద్ధమవు తోంది.

- శ్రవణ్ కుమార్, సూపరింటెండెంట్, గాంధీ ఆస్పత్రి



వర్షాల కోసం కప్పకావడి

చేగుంట: వర్షాలు కురవాలని కరీంనగర్ గ్రామంలో గురువారం కప్పకావడి కార్యక్రమాన్ని నిర్వహించారు. పొడవాటి కట్టెకు రెండు కప్పలను కట్టి పసుపు కుంకుమలు వేస్తూ ఇంటింటికీ తిరుగుతూ నీళ్లు పోయిస్తూ పాటలు పాడారు. చాలారోజుల నుంచి వర్షాలు కురవకపోవడంతో చిన్నారులు కప్పకావడి కార్యక్రమం నిర్వహించారు. కప్పకావడి వల్ల వర్షాలు కురుస్తాయనే పురాతన ఆచారం గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్నది.





వెరైటీ రాఖీలు

రక్షాబంధన్ పండుగను పురస్క రించుకుని అందమైన రాఖీలు అప్పుడే మార్కెట్‌లోకి వచ్చేశాయి. మండల కేంద్రమైన చేగుంటకు చెందిన మద్దెల ఉష బియ్యపు గింజలు, ఇలాచీలు, యాలకులు, ఫైలింగ్‌పేపర్, ఊలుతో రకరకాల డిజైన్లను రాఖీలు రూపొందించి. స్వతహాగా అల్లికలు, కుట్లు నేర్పించే ఉష తనదైన శైలిలో రకరకాల రాఖీలను సొంతంగా తయారు చేసి తనకు తెలిసన వాళ్లందరికీ ఉచితంగా పంపిణీ చేసింది. ఆమె క్రైస్తవ మత స్తురాలు అయినప్పటికీ రాఖీ పండు గపై మమకారంతో రాఖీలు తయారు చేసి ఉచితంగా స్నేహితులకు అందిస్తున్న ట్లు తెలిపింది.

- చేగుంట







చిరు ధాన్యాలతో.. ఆరోగ్యం

- ఫిట్‌నెస్ బెస్ట్ ఫుడ్..
- మధుమేహం మొదలు కేన్సర్ వరకూ నివారించడంలో సహాయపడతాయంటున్న పోషకాహార నిపుణులు



ఫుడ్ ట్రెండ్స్

కొాలు కదపాల్సిన అవసరం లేకుండా అన్నీ మనకు చేరువవుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు.. క్యాబ్ మొదలు ఫుడ్ వరకూ అన్నీ ముంగిటకొస్తున్నాయి. ఇక కార్పొరేట్ ఉద్యోగాలలో ఏసీ జీవితాలూ ఎలాగూ ఉన్నాయి. మన జీవన చిత్రం పూర్తిగా మారిపోయింది. దాంతో పాటూ ఆరోగ్యమూ పాడైపోతోంది.

మన పూర్వీకులకున్నంతటి ఆరోగ్యం మనకు లేదని నిట్టూరుస్తాం కానీ మనం ఏం తినాలనేది ఆలోచించం. టేస్టీగా ఉండాలి.. కంటికి నచ్చాలి.. అనే కాన్సెప్ట్‌తో ముందుకు వెళ్తూ జంక్‌ఫుడ్‌ను తినేస్తున్నాం. వ్యక్తిగత శ్రద్ధ తగ్గడం.. సంప్రదాయ ఆహారపద్ధతులను వదిలి సమయం లేదంటూ ఫాస్ట్‌ఫుడ్స్‌కు అలవాటు పడడంతో ఫాస్ట్‌గానే అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. ఫిట్‌నెస్‌పై ప్రేమతో జిమ్‌ల చుట్టూ తిరిగినా.. సరైన ఫుడ్ తినకుండా ఎంత కష్టపడినా ఫలితం ఉండదని డైటీషియన్, న్యూట్రిషినిస్టులు చెబుతున్నారు. శారీరక శ్రమ పూర్తిగా తగ్గిపోవటంతో ఇటీవల డయాబెటిస్, కేన్సర్ రోగుల సంఖ్య పెరగడానికి మనం తినే తిండే కారణమవుతోందంటున్నారు. చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకుంటే మంచిదంటూనే ఫిట్‌నెస్ అంటే శారీరక పుష్టి మాత్రమే కాదని మానసిక, శారీరకంగా కూడా ఆరోగ్యంగా ఉండటమే ఫిట్‌నెస్‌కు అసలైన నిర్వచనమనీ సెలవిస్తున్నారు.

ఆరోగ్యవంతమైన శరీరానికి చిరుధాన్యాలే మేలు

చాలామందికి పావురాలను చూడగానే జొన్నలు, సజ్జలు లాంటివి కొని చల్లడం అలవాటు. జొన్నలు, సజ్జలు పక్షులకు మాత్రమేనా? మనుషుల సంగతేంటి అంటే.. మారిన ఆహారపు అలవాట్లే గుర్తుకొస్తాయి. నిజానికి నేడు ప్రపంచంలో ఎక్కువగా ఉపయోగిస్తోంది ఈ చిరు ధాన్యాలనే. చిరుధాన్యాల్లో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండడమే కాదు.. మారిన జీవనశైలి వల్ల వచ్చే మధుమేహం, హైపర్‌లిపిడెమియా, అనీమియా, పౌష్టికాహార లేమి వంటి సమస్యలకూ పరిష్కారం చూపుతాయి. నిజానికి మనం రోజూ తినే రైస్, చపాతీ కన్నా ఈ చిరు ధాన్యాలతో చేసుకున్న ఆహారపదార్థాలు మేలు చేస్తాయంటున్నారు డైటీషియన్ అమృత. మధుమేహ రోగులు రైస్ తినడం తగ్గించాల్సిందేనంటున్నారు. కార్బోహైడ్రేట్లు త్వరగా శరీరానికి అందించడంలో బియ్యం కీలకపాత్ర పోషిస్తాయి. పైగా డైటరీ ఫైబర్ల శాతం దీన్లో చాలా తక్కువ. గోధుమల అన్నం లేదా చపాతీ లాంటివి కూడా కార్బోహైడ్రేట్లను శరీరానికి అందించినా కాస్త తక్కువ పరిణామంలోనే అది ఉంటుంది. కానీ జొన్నల్లో డైటరీ ఫైబర్లు అత్యధిక స్థాయిలో ఉంటాయి. బియ్యం, గోధుమలతో పోలిస్తే జొన్నలు, కొర్రలు వంటివి తినడం వల్ల చక్కెర వ్యాధిగ్రస్థులకు లాభం.. ఎందుకూ అంటే.. జీర్ణవ్యవస్థను రెగ్యులేట్ చేస్తుంది. ఒక్కసారే కార్బోహైడ్రేట్లు విడుదల కాకుండా కొంచెం కొంచెంగా విడుదల చేయడం వల్ల త్వరగా ఆకలి అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయి. అత్యధిక స్థాయిలో విటమిన్స్, మినరల్స్, మెగ్నీషియం, జింక్, ఐరన్ లాంటి పోషక పదార్థాలు కూడా వీటిల్లో ఎక్కువగా లభిస్తాయి. అందువల్లనే జొన్నలు, కొర్రలు లాంటి వాటిని ఇటీవల ఎక్కువగా డయాబెటిక్ పేషంట్లు తీసుకుంటున్నారు. నాలుగు చపాతీలు తినడం కన్నా రెండు జొన్నరొట్టెలు తింటే ఎంతో మేలు. ఎసిడిటీ సమస్యల నుంచి కూడా జొన్నలు కాస్త ఉశమనం కలిగిస్తాయని పరిశోధనల్లో తేలింది. అలాగే ఈ చిరుధాన్యాల్లో అధికంగా మెగ్నీషియం ఉండడం వల్ల రక్తపోటు నివారించి, హార్ట్, బ్రెయిన్ స్ట్రోక్ కూడా నివారిస్తాయి. వీటిలో ఉండే పొటాషియం.. రక్తపోటు నివారించడంతో పాటుగా రక్తప్రసరణ వ్యవస్థను సైతం క్రమబద్ధీకరిస్తుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయిప్పుడు.



పేద వాడి భోజనమే బెస్ట్ !

ఒకప్పుడు పేదవాడి ఆహారంగా వినుతికెక్కిన జొన్న రొట్టె కాలక్రమంలో కనుమరుగైనా ఇప్పుడు మాత్రం మళ్లీ పూర్వ స్థాయిని అందుకోవడం విశేషం. ఇళ్లల్లో జొన్నరొట్టె చేసుకోవడం కుదరదనుకునే వారి కోసం ఇప్పుడు కర్రీ పాయింట్ల వద్ద వీటిని ప్రత్యేకంగా విక్రయిస్తున్నారు. కేవలం జొన్నలు మాత్రమేనా రాగులు, కొర్రలు, సజ్జలు, అరికెలు, సామా. ఉడలు.. ఇలా చిరు ధాన్యాలన్నీ కూడా ఇప్పుడు ఆరోగ్యప్రియుల ప్లేట్లలో చేరిపోతున్నాయి. ఇప్పుడు చాలామందికి ఆహారం పట్ల అవగాహన పెరిగింది. కానీ ముడి సజ్జలు, కొర్రలు తీసుకోవడం ఇబ్బందిగా భావిస్తుంటారు. ఇలాంటి వారికి ఆకట్టుకుంటూనే కావాల్సిన ఆరోగ్యం అందించేందుకు తాము ప్రయత్నిస్తున్నామంటున్నార స్టార్టప్ సంస్థ ఇన్నర్ బీయింగ్ వెల్‌నెస్ ఫౌండర్ జాదవ్. ప్రజలకు పోషకాహారం పట్ల ఆసక్తి కలిగించటానికి ఇప్పుడు ఈ జొన్నలనే పాస్తా, పాప్ కార్న్, రవ్వ, పిండి, బిస్కెట్లు, సేమియా రూపంలో అందిస్తున్నామంటున్నారు. ఈ చిరుధాన్యాలతో రూపొందించిన పలు ఉత్పత్తులను ఎన్నో సంస్థలు మార్కెట్‌లో విడుదల చేస్తున్నాయి. సంప్రదాయ ఆహారం.. పోషక విలువలు ఎక్కువ ఉన్నాయి అని చెబితే ఎవరూ అటు వైపు చూడటం లేదు. నోటికి రుచి ఉండాలి.. ఆకర్షణీయమైన ప్యాకింగ్, ప్రత్యేకత ప్రొడక్ట్ ఎంపికలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. అది దృష్టిలో పెట్టుకునే యూత్, చిన్నారులను ఆకట్టుకోవడం కోసం పాస్తా, బిస్కెట్లు, వర్మిసెల్లీ, ఫ్లేక్స్.. ఇలా విభిన్నంగా చిరుధాన్యాలను అందిస్తున్నారు. ఉన్నత వర్గాల వారు కూడా ఈ ఫుడ్‌ను ఇప్పుడు ఇష్టంగా తింటున్నారని డైటీషియన్లు పేర్కొంటున్నారు. డైట్‌లో కార్బోహైడ్రేట్లు తీసుకోవడాన్ని పరిమితం చేసుకోవాలని, జొన్నలు, రాగులు, కొర్రలు లాంటి చిరుధాన్యాలతో శరీరానికి అవసరమైన పోషకాలన్నీ తీసుకోవడం సాధ్యమవుతుందనీ చెబుతున్నారు.

-ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ



ఆరోగ్యంగా ఉండాలంటే..

లైఫ్‌స్టైల్ మార్పుల వల్ల ఎన్నో వ్యాధులు వస్తున్నాయి. మన నగరంలో టైప్ -2 డయాబెటిస్ రోగులే ఎక్కువుండడానికి కారణం కూడా ఈ మార్పే. ఇటీవల చిన్న పిల్లలు కూడా ఈ వ్యాధి బారిన పడుతుండడం ఆందోళనకరం. చక్కెర వ్యాధి, కేన్సర్ బీపీ లాంటివి రాకుండా ఉండాలంటే మంచి ఆహారం, వ్యాయామం ఉత్తమం. సజ్జలు, కొర్రలు, రాగులు, జొన్నలు లాంటి మిల్లెట్స్‌ను భోజనంలో భాగం చేసుకోవాల్సి ఉంది. రైస్ బదులు కనీసం 30-60 గ్రాముల మిల్లెట్స్‌ను డైట్‌లోభాగం చేసుకుంటే ఆరోగ్యంగా ఉండొచ్చు. చిరుధాన్యాలు తినడం వల్ల ప్రొటీన్స్, మినరల్స్, డైటరీ ఫైబర్లు, క్యాల్షియం, ఐరన్.. లాంటి పోషకాలు శరీరానికి ఎక్కువ స్థాయిలో అందుతాయి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉండడం వల్ల కేన్సర్ లాంటి వాటినీ నివారించొచ్చు. భావి తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే సంప్రదాయ ఆహారం తినే అలవాటు కూడా మెరుగుపరచాలి.



-అమృత, డైటీషియన్

40% అధికంగా మనం ఎరువులను ఆహారం ద్వారా స్వీకరిస్తున్నాం

ఆరోగ్యవంతంగా ఉండడమంటే అన్ని రకాలుగా పుష్టిగా ఉండడం. జిమ్‌లలో కష్టపడినంత మాత్రాన ఆరోగ్యంగా ఉండలేము. దాంతో పాటు హెల్తీఫుడ్ కూడా తీసుకోవాలి. ప్రకృతి సిద్ధంగా లభించే ఆహారపదార్థాల మీద ఇప్పుడు అందరికీ మక్కువ పెరిగింది. నేషనల్ అకాడమీ ఫర్ అగ్రికల్చర్ రీసెర్చ్ (నార్మ్) దగ్గర ఇన్‌క్యుబేట్ అయిన మేం వినియోగదారులకు ఆరోగ్యంతో పాటుగా రైతులకు సైతం మెరుగైన ఆదాయం అందించేందుకు కృషి చేస్తున్నాం. సాధారణంగా చిరుధాన్యాల సాగులో ఎరువుల ఉపయోగం పెద్దగా ఉండదు.

అయినప్పటకీ ఆర్గానిక్ పద్ధతిలో సాగు చేసిన చిరుధాన్యాలనే సేకరించి ఐఎంఆర్ దగ్గర ప్రాసెస్ చేసి మార్కెట్‌లో అందిస్తున్నాం. ఈ ఫుడ్స్‌కు ఆదరణ బాగుంది.



- జాదవ్, డైరెక్టర్, ఇన్నర్ బీయింగ్ వెల్‌నెస్ ప్రైవేట్ లిమిటెడ్

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?
a) Company Shares
b) Compulsory Convertible Preference Shares (CCPS)
c) Compulsory Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. 'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. 'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

11. When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. What are the objectives of the Primary Dealers (PD) system?
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. Banks normally issue shares in which method?
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. "A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. What is "Floating rate loan"?
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. What is "Term loan"?
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. Interest shall be charged on all advances at which period?
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. The MCLR shall comprise, which of the following?
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. What is "Bulk Deposit"?
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

23. What is "Composite Cash Credit?
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. What is "Current Account"?
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. What is "Daily product"?
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. What is "Demand deposit"?
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. What is "Notice deposit"?
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. What is "Scheduled commercial Bank"?
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) a	5) e	9) d	14) b	19) a	24) a
2) e	6) a	10) d	15) e	20) a	25) b
3) e	7) a	11) b	16) a	21) e	26) b
4) d	8) a	12) e	17) a	22) a	27) b
		13) b	18) b	23) b	28) a

Jobs ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
